

ఉత్తమ పర్యాటక కేంద్రంగా పాకాల

- కాలుష్య నివారణకు బ్యాటరీ వాహనం, సైకిళ్ల ఏర్పాటు
- కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్
- మొక్కలను నాటిన కలెక్టర్, వరంగల్ సీపీ సుధీర్‌బాబు, సీసీఎఫ్ అక్బర్

8

పాకాల కట్టపై సైకిల్ తొక్కుతున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, సీపీ సుధీర్‌బాబు

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



వరంగల్ రూరల్

20

గురువారం 3, ఆగస్టు 2017

పక్కాగా... జాగా లెక్క

రైతు సమగ్ర సర్వేపై విమర్శలు రావడంతో.. టీఆర్ఎస్ ప్రభుత్వం మరో సర్వేకు పూనుకొంది. భూ సమస్యలన్నింటికీ పరిష్కారం లభించనుంది. గ్రామాల్లోని భూముల లెక్కను ప్యూరిఫికేషన్ (భూమి రికార్డుల శుద్ధీకరణ) పక్కాగా తేల్చ నుంది. పైలట్ ప్రాజెక్టుగా జిల్లాలోని 15మండలాల్లో ఒక్కో గ్రామాన్ని ఎంపిక చేసి.. ఆ ఊరిలోని భూమికి సంబంధించిన సమస్యలన్నింటినీ పరిష్కరించడానికి భూ సర్వే గతనెల 31వ తేదీన ప్రారంభించింది. ఇంటింటికీ వెళ్లి కుటుంబసభ్యుల వివరాలతో పాటు సమస్యలను రెవెన్యూ సిబ్బంది నమో దు చేస్తున్నారు. వివాదమున్న భూమి చోటికి వెళ్లి అక్కడే సమస్యను పరిష్కరిస్తున్నారు.

- పర్వతగిరి

2

- సమగ్ర భూ సర్వేతో రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన
- పైలెట్ ప్రాజెక్టుగా మండలానికో ఊరు ఎంపిక
- ఇంటింటికీ వెళ్తున్న రెవెన్యూ అధికారులు
- భూ సమస్యల పరిష్కారంతో పాటు రికార్డుల ప్యూరిఫికేషన్
- కార్యాలయాల చుట్టూ రైతుల ప్రదక్షిణలకు చెల్లు
- జూలై 31నుంచి ప్రయోగాత్మకంగా చేపట్టిన రెవెన్యూశాఖ



బూర్గుమళ్ల గ్రామంలో సర్వేలో పాల్గొన్న తహసీల్దార్ విజయలక్ష్మి



రంగాపురంలో సర్వేలో పాల్గొన్న తహసీల్దార్ రజిని

'మందు'ల.. దందా



- రూ.43లక్షల విలువైన పురుగు మందుల పట్టివేత
- లక్నెపల్లి దుర్గేశ్వర రైస్‌మిల్లులో వ్యవసాయ అధికారుల తనిఖీలు
- లైసెన్స్ లేకుండానే అక్రమవ్యాపారం..
- చట్టపరంగా చర్యలు తీసుకుంటాం : జేడీఏ

8

లక్నెపల్లిలోని దుర్గేశ్వర రైస్‌మిల్లు గోదాములో పురుగుమందుల కాటన్‌లను పరిశీలిస్తున్న జేడీఏ ఉష

నర్సంపేటలో కలెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలి

- జిల్లా కేంద్రం సాధనకు అందరూ కలిసిరావాలి
- పర్కాలను భూపాలపల్లిలో, వర్ధన్నపేటను అర్బన్ జిల్లాలో కలపాలి
- టీడీపీ జాతీయ కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి
- ముగిసిన ఒకరోజు దీక్ష.. పలువురి సంఘీభావం



7

నర్సంపేటలో టీడీపీ దీక్షలో పాల్గొన్న రేవూరి ప్రకాశ్‌రెడ్డి, సంఘీభావం తెలుపున్న జేఏసీ, అఖిల పక్షం నేతలు

పక్కాగా.. జాగా లెక్క..

సమగ్ర భూ సర్వేతో రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన



వర్ధన్నపేట మండలం కొత్తపెల్లిలో ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరిస్తున్న తహసీల్దార్ బృందం

■ పర్వతగిరి

గ్రామాల్లో భూసమస్యలను శాశ్వతంగా పరిష్కరించడానికి గాను రెవెన్యూశాఖ మరో సర్వేకు సిద్ధమైంది. పైలట్‌ప్రాజెక్టుగా జిల్లాలోని 15 మండలాల్లో మండలానికొక గ్రామాన్ని ఎంపికచేసి ఆ గ్రామంలోని భూమికి సంబందించిన సమస్యలన్నింటినీ పరిష్కరించాలని భూసర్వే ప్రారంభించింది. రెవెన్యూ అధికారులు నాలుగైదు టీంలుగా ఏర్పడి ఎంపికచేసిన గ్రామంలోని ఇంటింటికీ వెళ్లి కుటుంబసభ్యుల వివరాలతో పాటు భూమికి సంబందించిన వివరాలను, సమస్యలను నమోదు చేస్తారు. అనంతరం గ్రామంలో సమస్య ఉన్న భూమి వద్దకు వెళ్లి సమస్యను పరిష్కరించడమే గాకుండా పనిలోపనిగా గ్రామానికి సంబంధించిన రెవెన్యూ రికార్డులన్నీ ప్యూరిఫికేషన్ చేస్తారు. దీంతో రైతులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగకుండా చెల్లుచీటీ పాడనున్నారు. ఈవిధానంతో గ్రామాల్లో భూముల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని అధికారులు భావిస్తున్నారు.

జిల్లాలో పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాలు

మండలం	గ్రామం
నల్లబెల్లి	రంగాపురం
చెన్నారావుపేట	లింగాపురం
నెక్కొండ	పత్తిపాక
వర్ధన్నపేట	కొత్తపెల్లి
రాయపర్తి	గన్నారం
సంగెం	చింతలపెల్లి
గీసుగొండ	శాయంపేట
శాయంపేట	హుస్సేన్‌పల్లి
పరకాల	రాజుపేట
దామెర	సర్వాపురం
పర్వతగిరి	బూర్గుమళ్ల
దుగ్గొండి	మందపల్లి
ఖానాపురం	రంగాపురం
ఆత్మకూరు	అక్కంపేట
నర్సంపేట	లక్నెపల్లి

పైలెట్ ప్రాజెక్టుగా మండలానికో ఊరు

భూసంబంధిత సమస్యలను పరిష్కరించడానికి గాను ఒక్కో మండలానికి ఒక్కో ఊరును పైలట్‌ప్రాజెక్టుగా ఎంపికచేశారు. ఎంపిక చేసిన గ్రామంలో రెవెన్యూ అధికారులు నాలుగు టీంలుగా ఏర్పడి గ్రామానికి చెందిన 1బీ, పహాణీ, పాతపహాణీతో ఇంటింటికీ వెళ్లి కుటుంబసభ్యుల వివరాలు, భూమికి సంబంధించిన వివరాలతో పాటు భూసమస్యలు ఏవైనా ఉంటే వాటిని తమ వద్దనున్న ప్రొఫార్మాలో నమోదు చేస్తారు. గ్రామంలోని ఇళ్లన్నీ తిరిగిన అనంతరం నాలుగురోజుల పాటు సమస్య ఉన్న భూమి వద్దకు వెళ్లి సర్వేయర్‌తో సర్వే నిర్వహించి అక్కడిక్కడే సమస్యను పరిష్కరిస్తారు. గ్రామంలో ఉన్న భూములకు చెందిన సమస్యల పరిష్కారంతో పాటు పనిలోపనిగా గ్రామానికి చెందిన రెవెన్యూ రికార్డులను సైతం ప్యూరిఫికేషన్ చేస్తారు. ఈవిధానానికి ఒక్కో గ్రామానికి పది నుంచి పదిహేను రోజుల సమయం పడుతుందని, అయినప్పటికీ గ్రామంలో ఉన్న సమస్యలు అన్నీ పరిష్కారం అవుతాయి కాబట్టి ఈవిధానాన్ని ఎంచుకున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. పైలట్ గ్రామంలోని సమస్యలను పరిష్కరించిన అనంతరం రెండోదశలో మరో నాలుగు టీంలను ఏర్పాటుచేసి మండలానికి రెండు గ్రామాల చొప్పున చేపడతారు.

తాత్కాలికంగా గ్రామసభల నిలిపివేత

వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతు సమగ్రసర్వేలో చేపట్టిన సర్వేలో రైతులకన్నా ఎక్కువ 1బీలు రావడంతో అయోమయానికి గురైన అధికారులు రెవెన్యూ, వ్యవసాయశాఖల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలను నిర్వహించారు. దీంతో గ్రామసభల్లో భూములకు సంబంధించి సమస్యల పరిష్కారానికి కేవలం 10 నుంచి 15 మాత్రమే దరఖాస్తులు వస్తున్నాయి. దీంతో ఆగస్టు 14 వరకు నిర్వహించాల్సిన రెవెన్యూ గ్రామసభలను తాత్కాలికంగా వాయిదావేశారు. గ్రామసభల స్థానంలో భూ సమగ్ర సర్వేను చేపట్టారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చే ఖరీఫ్ నుంచి ఎరువుల రాయితీ కింద ఎకరానికి రూ.4వేలు అందించాలని నిర్ణయించిన నేపథ్యంలో ప్రస్తుత సర్వే దానికి ఉపయోగపడనుంది.

భూసమస్యలన్నింటికీ పరిష్కారం...

భూసర్వేతో గ్రామాల్లో ఉన్న భూసమస్యలన్నింటికీ పరిష్కారం లభించనుంది. ఇన్నాళ్లూ రైతులకు సంబంధించి పాస్‌పుస్తకంలో ఒక పేరు ఉండడం, పహాణీలో మరోపేరు రావడం, కాస్తులో ఒక వ్యక్తి ఉండడం, రికార్డులో మరో పేరు ఉండడంతో రైతులు వాటిని సరిచేయించకునేందుకు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగేవారు. ఈక్రమంలో దళారులవలలో పడి జేబులను గుళ్ల చేసుకున్న సందర్భాలు కూడా ఉన్నాయి. రైతులు కార్యాలయాల చుట్టూ తిరుగుతుండడంతో అధికారుల విధులకు సైతం ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రస్తుతం చేపట్టనున్న సర్వేతో ఇక గ్రామాల్లో అలాంటి సమ్యలను అక్కడిక్కడే పరిష్కరించి తిరిగి ఉత్పన్నం కానివ్వకుండా చర్యలు చేపట్టనున్నారు. ఒక గ్రామానికి చెందిన వ్యక్తికి మరొక గ్రామంలో భూమి అక్కడ ఏదైనా సమస్య ఉన్నా ప్రస్తుత సర్వేలో నమోదు చేసుకుని పరిష్కారం పొందవచ్చు. సర్వే అనంతరం రైతులు కార్యాలయాల చుట్టూ తిరగకుండా కేవలం భూముల రిజిస్ట్రేషన్లు, వారసత్వ మార్పిడి కింద సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు మాత్రమే వెళ్లేలా చర్యలు చేపడుతున్నారు.

రెవెన్యూ రికార్డుల ప్యూరిఫికేషన్

ప్రస్తుతం ఉన్న రెవెన్యూ రికార్డులన్నీ అస్తవ్యస్తంగా, గందరగోళంగా ఉన్నాయి. దీంతో రైతులకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించడానికి గాను రికార్డులను తిరగేసేవారు. కానీ రికార్డులు సక్రమంగా లేకపోవడంతో సమస్య పరిష్కారం అధికారులకు తలనొప్పిగా మారేది. ఈక్రమంలో సంగారెడ్డి జిల్లాలో రెవెన్యూ రికార్డులన్నీ ప్యూరిఫికేషన్ చేశారని తెలుసుకుని అక్కడ అవలంభించిన విధానాన్ని రూరల్ జిల్లాలో పాటించేందుకు చర్యలు చేపడుతున్నారు. దీంతో రికార్డులన్నీ సవ్యంగా తయారవుతాయని అధికారులుభావిస్తున్నారు. రికార్డుల ప్రక్షాళన పూర్తయితే రెవెన్యూశాఖ క్లీన్ అండ్ గ్రీన్‌గా మారనుంది.

భూ సమస్యలు లేకుండా..



- హరిత, జాయింట్ కలెక్టర్

రెవెన్యూ గ్రామసభలకు రైతులు సరిగా హాజరుకాకపోవడం, హాజరైన రైతుల నుంచి తక్కువగా దరఖాస్తులు వస్తుండ డంతో వాటిని తాత్కాలికంగా నిలిపివేసి ప్రస్తుతం మండలానికి ఒక్కో గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపికచేసి గ్రామంలో ఉన్న భూసమస్య లన్నింటినీ పరిష్కరించడానికి స్పెషల్‌డ్రైవ్ చేపట్టాం. దీంతో గ్రామాల్లో భూములకు సంబందించిన సమస్యలు పరిష్కారం కావడమే గాకుండా రెవెన్యూ రికార్డులు సైతం పక్కాగా తయారుచేయవచ్చు. సర్వే కోసం రెవెన్యూ అధికారులకు శిక్షణ ఇచ్చి ప్రయోగాత్మకంగా కార్యక్రమాన్ని ప్రారంభించాం.

జిల్లా కేంద్రాన్ని ఆజాంజాహి మిల్లులో ఏర్పాటు చేయాలి

- నేరేళ్ల ఘటనలో ఎస్పీ విశ్వజిత్‌ను సస్పెండ్ చేయాలి
- ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యుడు గాదగోని రవి



సమావేశంలో మాట్లాడుతున్న గాదగోని రవి

రాయపర్తి : జిల్లా కేంద్రాన్ని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆజాంజాహి మిల్లులో ఏర్పాటు చేయాలని ఎంసీపీఐ(యూ) కేంద్ర కమిటీ సభ్యుడు, జిల్లా కార్యదర్శి గాదగోని రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని అంగడి సెంటర్‌లో కాగిత వెంకన్న అధ్యక్షతన రాయపర్తి మండల నిర్మాణ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ప్రభుత్వం అనాలోచిత విధానంతో జిల్లాల పునర్విభజన చేసి, ఒక్క రూరల్ జిల్లా కేంద్రాన్ని మాత్రం ప్రకటించకపోవడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం కాకుండా ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అందరికీ ఆమోదయోగ్యమైన అజాంజాహి మిల్లులోనే జిల్లా కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని కోరారు. సిరిసిల్ల రాజన్న జిల్లాలో నేరేళ్ల ఘటనపై ప్రభుత్వం ఇప్పటి వరకు నోరు మెదపకపోవడం వెనక అర్థం ఏమిటని ప్రశ్నించారు. దళితులపై పోలీసులు అరాచకంగా వ్యవహరించి చిత్రహింసలు పెట్టిన చర్యలు తీసుకోకపోవడంపై మండిపడ్డారు. ప్రభుత్వం వెంటనే జిల్లా ఎస్పీ విశ్వజిత్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ధర్నా చౌక్‌ను ఎత్తివేయడాన్ని నిరసిస్తూ 22న ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తున్నామన్నారు. కాగా, రాయపర్తి మండల ఎంసీపీఐ(యూ) కార్యదర్శిగా కొత్తూరు సర్పంచ్ సుల్తాన్ సారయ్యను, 8 మంది కమిటీ సభ్యులను నియమించారు. సమావేశంలో గుగులోతు నామనాయక్, మందరవి, రంగారావు, రవి, ఎల్లయ్య, బుర్ర యాకయ్య, కౌసల్య పాల్గొన్నారు.

ఉద్యోగ భర్తీకీ దరఖాస్తుల ఆహ్వానం

వరంగల్ రూరల్: జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమశాఖ జిల్లా కార్యాలయంలో ఖాళీగా ఉన్న మైక్రో ఇరిగేషన్ ఒక పోస్టుకుగాను నిరుద్యోగుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ అర్బన్, రూరల్ జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి కార్యాలయం నుంచి ఉద్యోగ ప్రకటనను బుధవారం వెలువరించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు ఖాళీగా ఉన్న ఒకేఒక మైక్రో ఇరిగేషన్ ఉద్యోగానికి ప్రకటనను విడుదల చేసినట్లు కార్యాలయం వారు పేర్కొన్నారు. మైక్రో ఇరిగేషన్ ఉద్యోగాన్ని దరఖాస్తు చేసుకునేవారు బీ.టెక్ (అగ్రికల్చర్) కల్గినవారు అర్హులని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తులను హన్మకొండ నక్కలగుట్ట సమీపంలో గల బేతికేశవరెడ్డి కాలనీ ఇం.నెం. 2-5-47లో గల కార్యాలయంలో అందించాలని కోరారు. ఇతర వివరాలకు ఫోన్ నెం. 0870-2544007లో సంప్రదించాలన్నారు.

కలెక్టర్‌ను కలిసిన 'పెద్ది'

వరంగల్ రూరల్: జిల్లాలో నర్సంపేటలో గల టౌన్ లెవల్ ఫెడరేషన్ (టీఎల్ఎఫ్) 19న నిర్వహించనున్న 5వ వార్షిక మహాసభకు ముఖ్య అతిథిగా రావాలని కోరుతూ బుధవారం సివిల్ సప్లయీస్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళా సంఘం నాయకులు కలి సి ఆహ్వాన పత్రాన్ని కలెక్టర్‌కు అందించారు.

పొదుపులో ఆత్మకూరు ఆదర్శంగా నిలవాలి

జడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీటీసీ సంజీవరెడ్డి, అధికారులు

ఆత్మకూరు: మహిళా సంఘుల పొదుపుతోనే కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయిని ఆత్మకూరు మండల సమైక్య జిల్లాకే ఆదర్శంగా నిలిచిందని జడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన మహాసభలో ఆర్థిక సంవత్సరం నివేదిక ఏపీఎం లలితాదేవి సమర్పించారు. బ్యాంకు రుణాలు 687 మంది సభ్యులకు ఇప్పించామన్నారు. స్త్రీనిధి పథకంగా ద్వారా 2016-17 ఆర్థిక సంవత్సరంలో 30 గ్రామాలకు 426 సంఘాలకు 2,556 మంది సభ్యులకు రూ.6,97,99,886ల బ్యాంకుల ద్వారా వడ్డీలేని రుణాలు ఇప్పించామని ఏపీఎం లలితాదేవి తెలిపారు. ఎస్సీ, ఎస్టీలకు 60 మందికి రూ.17,19,200లు అప్పుగా ఇప్పించామన్నారు. కాగా, ఈ పథకంలో సభ్యులుగా కొనసాగుతున్న వారిలో మృత్యువాత పడ్డ వారికి రూ.6,90,000లు క్లెయిమ్స్ చెల్లించామని ఆమె తెలిపారు. పెద్దాపూర్ గ్రామంలో భరతమాత వీవో ద్వారా 3104 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ఈ సంవత్సరం మండల సమైక్యకు వచ్చిన ఆదాయం రూ.42,6,564 మిగులు బాటు అని ఆమె అన్నారు. అనంతరం జడ్పీటీసీ మాట్లాడుతూ ఇప్పటి వరకు జిల్లాకే ఆదర్శంగా నిలిచిన ఆత్మకూరు మండల సమైక్య రాష్ట్రానికే ఆదర్శగా నిలవాలన్నారు. చిన్నాభిన్నమైన కుటుంబాలు మహిళా సంఘాల పొదుపుతోనే ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నాయని జడ్పీటీసీ అన్నారు. మహాసభలో జిల్లా మేనేజర్ పృథ్వీరాజ్, అసిస్టెంట్ మేనేజర్‌లు అనిత, నలిమి నారాయణ, ఏసీ దయాకర్, ఎంపీడీవో నర్మద, అధ్యక్షురాలు రుద్రమాదేవి, కో-ఆర్డినేటర్ చీర్ల సాంబరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పని ఒత్తిడితో బ్యాంకు ఉద్యోగి ఆత్మహత్య



నెక్కొండలో మృతుడి కుటుంబ సభ్యులను విచారణ చేస్తున్న పోలీసులు ,రాజశేఖర్ మృతదేహం(ఇన్‌సెట్లో)

నెక్కొండ /చెన్నారావుపేట : క్షణ క్షణం పని భారం పెరుగుతుండటం, సమయం సరిపోక చేయాల్సిన పనులు పేరుకుపోవడం దీనికి తోడు ఉన్నతాధికారుల ఒత్తిడిల కారణంగా బ్యాంక్ ఉద్యోగి వజిరాల రాజశేఖర్(33) క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం నెక్కొండలో చోటుచేసుకుంది. మృతుడి కుటుంబ సభ్యులు, భార్య సుజాత తెలిపిన ప్రకారం.. నెక్కొండ ఎస్‌బీఐ లో విధులు నిర్వహిస్తున్న రాజశేఖర్ పనిభారం ఎక్కువవుతుందంటూ ఇరవై రోజుల క్రితం మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేటకి బదిలిపై వెళ్లారు. అయితే రోజూ నెక్కొండ నుంచి నర్సింహులపేటకు వెల్లివస్తుండేవాడు. అక్కడ కూడా పని ఒత్తిడి ఉందని తరచూ కుటుంబ సభ్యులతో తెలిపేవాడు. ఈ క్రమంలోనే మృతుడి తల్లి సుగుణ బ్యాంక్ ఉద్యోగం మానేయమని చెప్పడంతో రాజశేఖర్ ఆలోచించుకుంటానన్నారు. బుధవారం ఉదయం అమీన్‌పేట పెట్రోల్ బంక్ వద్ద తన వెంట తెచ్చుకున్న క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకుంటున్నానని తల్లికి ఫోన్‌చేసి చెప్పాడు. వెంట నే వారు అక్కడకు చేరుకొని చికిత్స నిమిత్తం నర్సంపేటకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. అతడి స్వగ్రామం భద్రాచలం కాగా అక్కడి ఎస్‌బీఐ బ్యాంక్‌లో క్యాషియర్‌గా విధులు నిర్వహించి పదోన్నతిపై నెక్కొండకు బదిలీ అయ్యారు. రాజశేఖర్ మృతితో మూడు ప్రాంతాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుడి భార్య గర్భిణి కాగా నాలుగు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు. నెక్కొండలో రాజశేఖర్ నివాసం ఉంటున్న ఇంట్లో చెన్నారావుపేట పోలీసులు విచారణ జరిపారు. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి పోస్టుమార్టానికి తరలించామని ఎస్సై జగదీష్ తెలిపారు. నెక్కొండ సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు మిథున్, సాయన్న మృతుడి కుటుంబసభ్యులనువిచారించారు.

రోడ్డుప్రమాదంలో వ్యక్తి మృతి



రవికుమార్ (ఫైల్)

వర్ధన్నపేట: మండల కేంద్రానికి చెందిన కొండేటి రవికుమార్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సపొందుతూ మంగళవారం రాత్రి ఖమ్మంలో మృతి చెందాడు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో సోమవారం రాత్రి నడిచి వెళుతున్న రవికుమార్‌ను గుర్తు తెలియని కారు వేగంగా ఢీకొట్టి వెళ్లిపోయింది. దీంతో స్థానికులు వెంటనే చికిత్సనిమిత్తం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. బుధవారం మండల కేంద్రంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించారు. ఈ అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, జడ్పీటీసీ పాలకుర్తి సారంగపాణి, ఏఎంసీ చైర్మన్ గుజ్జ సంపత్‌రెడ్డి, హన్మకొండ సుధాకర్, మైస రాము, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

శాయంపేట: ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై ఓ మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని కొప్పుల గ్రామంలో బుధవారం రాత్రి జరిగింది. గ్రామస్థుల కథనం ప్రకారం... మండలంలోని కొప్పుల గ్రామానికి చెందిన అంబాటి అనసూయ(55) ఎస్సీ కాలనీ శివారులో నివాసం ఉంటుంది. అయితే వర్షం కారణంగా ఇంట్లో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో భవనం పైకి చూడటానికి ప్రయత్నిస్తున్న క్రమంలో విద్యుత్ వైరు తెగి ఉండటాన్ని గమనించకుండా తాకడంతో అక్కడిక్కడే మృతిచెందిందని తెలిపారు. వెంటనే స్థానికులు సబ్‌స్టేషన్‌కు సమాచారం అందించి సరఫరాను నిలిపివేశారు. ఆవిడకి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు.

గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసుల దాడులు

పర్వతగిరి: గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు బుధవారం దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ కరుణశ్రీ మాట్లాడుతూ మండలంలోని కొంకపాక గ్రామశివారు మూడెత్తులతండాకు చెందిన మూడు దేవా గుడుంబా తయారుచేస్తున్నాడనే సమాచారం మేరకు దాడులు నిర్వహించగా వంద లీటర్ల బెల్లం పానకంతో పాటు 3 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకుని అతనిపై కేసునమోదు చేశామన్నారు. ఎస్సై భాస్కర్‌రెడ్డి, సిబ్బంది రాజమౌళి, యాదగిరి, శ్రీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన అధికారులు

సంగెం: తీగరాజుపల్లి గ్రామ శివారులో జరిగిన రోడ్డు ప్రమాద స్థలాన్ని అధికారులు పరిశీలించారు. బుధవారం తీగరాజుపల్లి గ్రామ శివారులో గల రైస్ మిల్లుల వద్ద సోమవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో పర్వతగిరి మండలం ఏనుగల్లు శివారులోని మాల్య తండాకు చెందిన బానోతు భాస్కర్‌ను ట్రాక్టర్ ఢీకొనడంతో అక్కడిక్కడే మృతి చెందిన సంఘటన స్థలాన్ని రోడ్ యాక్సిడెంట్ అనాలిసిస్ గ్రూపు అధికారులు పర్వతగిరి సీఐ సత్యనారాయణ,సంంగెం ఎస్సై దీపక్, అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్‌పెక్టర్ స్వర్ణలత, ఆర్‌అండ్‌బీ ఏఈ సుమలతతో పాటు పలువురు పాల్గొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డు భద్రతలను పాటించని అన్ని రకాల వాహనదారులను తగిన విధంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతీ ఒక్కరు భద్రత చర్యలు తీసుకోవాలని సూచించారు. తీగరాజుపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం డ్రైవర్ నిర్లక్ష్యం మూలంగా జరిగిందని అధికారులు నిర్ధారించారు.

‘శాంతి భద్రతల కోసమే కార్డన్ సెర్చ్’




స్వాధీనం చేసుకున్న బైక్‌లను పరిశీలిస్తున్న డీసీపీ ఇస్మాయిల్, ఏసీపీ మురళీధర్, సీఐలు

నర్సంపేట టౌన్ : నర్సంపేట పట్టణ పరిధిలోని సర్వాపురంలో పోలీసులు బుధవారం సాయంత్రం కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. సీపీ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు డీసీపీ ఇస్మాయిల్ నేతృత్వంలో నర్సంపేట ఏసీపీ మురళీధర్ ఆధ్వర్యంలో ఇద్దరు సీఐలు, ఏడుగురు ఎస్సైలు, 70మంది సిబ్బందిచే ఇంటింటి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా అనుమానస్పద వ్యక్తులను విచారణ చేసి వదిలేశారు. సరైన పత్రాలు లేని ఒక స్కార్పియో వాహనం, నాలుగు ఆటోలు, 52 బైక్‌లు స్వాధీనం చేసుకున్నామని డీసీపీ ఇస్మాయిల్ తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసమే

శాంతిభద్రతల పరిరక్షణ కోసమే

కార్డన్‌సెర్చ్ నిర్వహిస్తున్నామని డీసీపీ ఇస్మాయిల్ తెలిపారు. నర్సంపేట సబ్ డివిజన్‌లో ప్రతీ నెల ఏదో ఒక ప్రాంతంలో కార్డన్‌సెర్చ్ చేపడతామన్నారు. అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో సీఐలు దేవేందర్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, ఎస్సైలు హరికృష్ణ, రాజువర్మ, నాగ్‌నాధ్‌తో పాటు సబ్ డివిజన్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మినీ లోకం



‘సాధన సమితి కృషితోనే డివిజన్‌పై స్పష్టత’



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహరాములు

పరకాల : పరకాల రెవెన్యూ డివిజన్ సాధన సమితి కృషి వల్లే డివిజన్‌పై ఒక స్పష్టత వచ్చిందని సాధన సమితి కన్వీనర్ రేపాల నర్సింహరాములు అన్నారు. బుధవారం శ్రీ హర్ష కళాశాల్లో సాధన సమితి నాయకుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేపాల నర్సింహరాములు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సాధన సమితి సంఘాల నాయకులు ఉన్నారన్నారు. విద్యాసంస్థల ప్రతినిధులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, వ్యాపారస్థుల ప్రతినిధులతో సాధన సమితిని ఏర్పాటు చేశామన్నారు. పరకాల స్థితిగతులపై భూపాలపల్లి, పరకాల ఎమ్మెల్యేలకు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, ఎంపి వినోద్‌కుమార్, మంత్రులు ఈటెల రాజేందర్, హరీష్‌రావు, కేటిఆర్, తుమ్మల నాగేశ్వర్‌రావుతో పాటు పలువురికి పరకాలను పాత మండలాలను కలుపుకొని రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని వినతి పత్రాలను అందించామన్నారు. అఖిలపక్ష కమిటీ కార్యక్రమాలను సాధన సమితి ఏనాడు వ్యతిరేకించలేదని సంపూర్ణ మద్దతు ప్రకటించమన్నారు. సాధన సమితికి రాజకీయాలతో సంబంధం లేదని, ఇందులో క్రియాశీలకంగా పని చేస్తున్నామని, ఆరోపణలు చేయడం సరైంది కాదని పేర్కొన్నారు. కార్యక్రమంలో కో కన్వీనర్ ఎడ్ల సుధాకర్, కాటూరి శ్రీధరాచార్య, అడగాని జనార్ధన్, ఒంటేరు రాజమౌళి, మచ్చ మహేందర్, కందకట్ల రాజు, కురికాల జనార్ధన్‌రావు, బాబ్జీ పాల్గొన్నారు.

కూచిపూడి 50వ వసంతోత్సవాన్ని విజయవంతం చేయాలి

కళాక్షేత్రం అధ్యక్షుడు వంగాల శాంతికృష్ణ

పర్వతగిరి : కాకతీయ నృత్య కళాక్షేత్రం ఆధ్వర్యంలో అధ్యక్షుడు కాజీపేటలోని నిట్ ఆడిటోరియంలో 6న నిర్వహించే 50వ వసంతోత్సవాన్ని విజయవంతం చేయాలని కళాక్షేత్రం అధ్యక్షుడు వంగాల శాంతికృష్ణ కోరారు. బుధవారం మండలంలోని చౌటపెల్లి గ్రామంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో మొట్టమొదటిసారిగా ఏర్పాటుచేసిన కాకతీయ నృత్య కళాక్షేత్రం 50వ వసంతోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నామని, ఉత్సవాలకు స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి, గిరిజన, పర్యాటక శాఖ మంత్రి అజ్మీరా చందూలాల్ సహా పలువురు ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. కళాక్షేత్రం ప్రిన్సిపాల్ వెంపటి శ్రావణి, నిర్వాహకుడు ఎస్‌ఆర్ మూర్తి ఆధ్వర్యంలో బతుకమ్మతల్లి నృత్యరూపకం సహా పలు కార్యక్రమాలను ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమానికి ప్రజలు భారీగా హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

నగర పంచాయతీ టీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్‌గా గుంటి కిషన్



నర్సంపేట టౌన్‌ : నగర పంచాయతీ టీఆర్ఎస్ ఫ్లోర్‌లీడర్‌గా సివిల్ సప్లయిా కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి సూచన మేరకు గుంటి కిషన్‌ను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గుంటి కిషన్‌కు కౌన్సిలర్లతో పాటు టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నాయిని నర్సయ్య, మంద ప్రకాశ్ కృతజ్ఞతలు తెలిపారు. నగర పంచాయతీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నాగెల్లి వెంకట్‌నారాయణ గౌడ్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాస్తారోకో



నర్సంపేటలో రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

నర్సంపేట టౌన్‌ : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ నర్సంపేటలో బుధవారం మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్(ఎంఎస్ఎఫ్) ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బుర్రి సతీష్ మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశంలో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. వర్గీకరణ కోసం 11వరకు ప్రదర్శనలు, మానవహారాలు వంటి వినూత్న కార్యక్రమాలను గ్రామస్థాయి నుంచి ఢిల్లీ వరకు నిర్వహించడానికి మాదిగ విద్యార్థులు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు కల్లెపెల్లి ప్రణయ్ దీప్‌మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకుడు ముక్కెరముకేష్, చందూ, వంశీ, రాజు, కల్యాణ్, హరీష్, సౌజన్య, ప్రత్యూష, భూమిక, ప్రవంతి, శ్యామల, అపర్ణ, అంకిత పాల్గొన్నారు.

రేబల్లెలో వైద్య శిబిరం



వైద్యశిబిరంలో పరీక్షలు చేయించుకుంటున్న గ్రామస్థులు

దుగ్గొండి : మండలంలోని రేబల్లెలో బుధవారం బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నర్సంపేటకు చెందిన ప్రైవేట్ ఆస్పత్రి వైద్యులు ఉచితంగా శిబిరం నిర్వహించి 280 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ హరీష్‌కుమార్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రజలు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రాంబాబు, కామిశెట్టి రాజు, ఆస్పత్రి యజమాని స్వామి, బాలవికాస ప్రతినిధులు పాల్గొన్నారు.

రహదారుల్లేక తండాల తండ్లాట

ఇబ్బందులు పడుతున్న ప్రజలు

రోడ్లను నిర్మించాలని విజ్ఞప్తి

నెక్కొండ : గ్రామీణ ప్రాంతాలు, గిరిజన తండాల రహదారులు మరమ్మతులకు నోచుకోవడంలేదు. పలితంగా పల్లె ప్రజలు అడుగు తీసి అడుగు వేయాలంటే సర్కస్ ఫీట్లు చేస్తూ... నరకయాతన అనుభవిస్తున్నారు. మండలంలో దాదాపు 70 గిరిజన తండాలు ఉండగా ఈ తండాలకు పక్కా రోడ్లు నిర్మించలేదు. కేవలం బీటీ రోడ్డ పక్కనున్న తండాలకు మాత్రమే రోడ్డు సౌకర్యం ఉంది. తండాల ప్రజలు సమీప గ్రామాలకు, మండలకేంద్రానికి రావాలంటే కాలినడకే శరణ్యం అవుతుంది. తాత్కాలిక రోడ్డు లేకపోవడంతో గమ్యస్థానాలకు వెళ్లేందుకు నానా ఇబ్బందులు పడుతున్నారు. తమ తండాలకు బస్సు సౌకర్యం మాట దేవుడెరుగు కనీసం రోడ్డు సౌకర్యం అయినా కల్పించాలని పెద్దకొర్పోలు శివారు రేకులతండా, వెంకట్‌తండా, చిన్నకొర్పోల్ శివారు పాతతండా, చర్లతండా, మడిపల్లి శివారు కస్నాతండా, వెంకటాపురం శివారు గంగదేవితండా, అప్పల్‌రావుపేట శివారు అవుసులతండా, గొల్లపల్లి శివారు చిన్నమంగళితండా, పెద్దమంగళితండాల ప్రజలు కోరుతున్నారు.

అలాగే ఈ తండాల సమీపంలోని గ్రామాల ప్రజలకు సంబంధించిన వ్యవసాయ భూములకు వెళ్లేందుకు రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయ పనులకు సంబంధించి పనిముట్లను తీసుకెళ్లాలన్నా రహదారుల దుర్భరంగా ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని సందర్భాల్లో చెప్పులు చేతపట్టుకుని నడక సాగించక తప్పడంలేదు. నిత్యం విద్యాబోధనకు తండాలకు నడకదారిలో వెళుతున్న ఉపాధ్యాయులు చెప్పులు చేతపట్టుకుని, బ్యాగు చంకలో పెట్టుకొని అతిజాగ్రత్తగా అడుగులేసి అడుగేయాల్సి వస్తుంది. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి రోడ్డను ఏర్పాటు చేయాలని ఆయా తండాల ప్రజలు కోరుతున్నారు.



బురదమయమైన వెంకట్ తండా రోడ్డుపై ఇబ్బందులతో వెళుతున్న మహిళలు



కస్నాతండా బాటలో బురదలో చిక్కుకున్న కారు ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు

సొసైటీ గోదాం అభివృద్ధి పనుల ప్రారంభం

నెక్కొండ : మండలంలోని గొల్లపల్లి సొసైటీ గోదాం ప్రహరీ నిర్మాణ పనులకు బుధవారం రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. సొసైటీ నిధులు రూ. 5లక్షలతో ప్రహరీ నిర్మాణ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గటిక అజయ్‌కుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమయ్య, చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ సాంబరెడ్డి, సీఏ వెంకటేశ్వర్‌రావు, ఎస్సైలు మిథున్, సాయన్న, వైస్‌ఎంపీపీ సారంగం, సర్పంచ్ విక్టోరియామాణిక్యం, ఉపసర్పంచ్ సూరయ్య, రాము, లక్ష్మయ్య, శివకుమార్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో ఎదుట కార్మికుల గేటు ధర్నా



డిపో గేటు ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

నర్సంపేట టౌన్‌ : విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్లకు తగినంత విశ్రాంతి కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ డిపో ఎదుట ఎంప్లాయిస్ యూనియన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం గేటు ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి ఎన్‌కే.మూర్తి మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్లు, కండక్టర్లపైన వేధింపులు అధికం కావడంతో తగిన విశ్రాంతి లేక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. గతంలో విశాఖపట్టణం రోడ్డు సర్వే చేసి నాలుగు రోజుల మస్టర్, ఓటి ఇవ్వాల్సి ఉండగా అందుకు భిన్నంగా డ్యూటీలు వేయడంతో కార్మికులకు విశ్రాంతి లేకుండా పోతుందన్నారు. రాత్రి 12గంటల తర్వాత ఇన్‌కమింగ్ అయిన సర్వీస్ నైట్ అవుట్ కింద పరిగణించి నైట్ అలవెన్స్‌ను, నైట్ అవుట్, రెండు డే అవుట్‌లు, ఒక స్పెషల్ ఆఫ్ డ్యూటీ ఉండే విధంగా అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, బాబు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మునీశ్వర్, కందికట్ల వీరేష్, ఐఎంయూ, ఎన్ఎంయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్ బాబు, స్వామి, కిషన్, రాజు, డీవీన్ రావు, చారి, సాగర్ పాల్గొన్నారు.

ఇంటింటికీ మరుగుదొడ్డిని నిర్మించుకోవాలి : ఎంపీడీవో

చెన్నారావుపేట : ప్రతీ ఒక్కరు ఇంటింటికీ మరుగుదొడ్డిని నిర్మించు కోవాలని ఎంపీడీవో లక్ష్మీప్రసన్న అన్నారు. బుధవారం మండలంలోని పాతమగ్ధుంపురంలో మరుగుదొడ్ల నిర్మాణ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్డిని నిర్మించుకోవాలన్నారు. గ్రామంలో మరుగుదొడ్డి లేని వారిని గుర్తించటం జరిగిందన్నారు. వారందరూ పది రోజుల్లో మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. అనంతరం లబ్దిదారులకు మరుగుదొడ్డి నిర్మాణానికి కావాల్సిన సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ మంగీలాల్, సర్పంచ్ హైమమల్లయ్య, భిక్షపతి, కార్యదర్శి సాయాబ్, తదితరులు పాల్గొన్నారు.

'నేటి బాలబాలికలే రేపటి శాస్త్రవేత్తలు'



మూడుచెక్కలపల్లిలో జరిగిన బాలవిజ్ఞాన మేళాలో మాట్లాడుతున్న కల్నల్ చంద్రమౌళి

నల్లబెల్లి : నేడు గ్రామీణ సమాజంలో ఉన్న బాలబాలికలే భావిభారత శాస్త్రజ్ఞులుగా రానిస్తారని జనవిజ్ఞాన వేదిక (జేవీవీ) జిల్లా గౌరవాధ్యక్షుడు, నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ కల్నల్ చంద్రమౌళి అభిప్రాయపడ్డారు. మండలంలోని మూడుచెక్కలపల్లి ఆశ్రమ పాఠశాలలో జేవీవీ తెలంగాణ, విజ్ఞాన ప్రసార్ నిర్వహించిన బాల విజ్ఞాన మేళాకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవరుచుకోవాలన్నారు. ఎందుకు..? ఏమిటి..? ఎప్పుడు..? వంటి ప్రశ్నలే శాస్త్రసాంకేతికరంగ పురోభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. విశిష్టఅతిథిగా హాజరైన వరంగల్ రూరల్ జిల్లా సైన్స్ ఆఫీసర్ డా. శ్రీనివాస్ మాట్లాడుతూ చిన్నప్పుడు ఆసక్తితో నేర్చుకున్న విషయాలే భవిష్యత్తుకు బాటలు వేస్తాయన్నారు. ఈ రెండు రోజులుగా నిర్వహించిన బాల విజ్ఞాన మేళా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టీవీవీ అందించే పుస్తకాలను బాగా చదువుకొని శాస్త్రీయ భావాలను అలవర్చుకొని, నేటి ఆధునిక సమాజానికి ఆదర్శపౌరులుగా ఎదగాలని ఆయన ఉద్బోధించారు. రెండు రోజుల పాటు భౌతికశాస్త్రంలో 75, రసాయన శాస్త్రంలో 21, జీవశాస్త్రంలో 48 ప్రయోగాలతో పాటు గణితంలో గుణాకాన్ని చేయడం విద్యార్థులు నేర్చుకున్నారన్నారు. ఈ కార్యక్రమం లచ్చానాయక్ అధ్యక్షతన జరుగగా జేవీవీ జిల్లా ప్రధాన కార్యదర్శి యండి. రాయబోస్, రాష్ట్ర నాయకులు వేల్పుల రాజు, దేవేందర్‌రెడ్డి, కుమారస్వామి, సురేష్, రవీందర్, శేఖర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సమైక్య సర్వసభ్య సమావేశం

ఖానాపురం : నేడు చైతన్య మండల సమైక్య 8వ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు మండల సమైక్య అధ్యక్షురాలు యకూబీ, ఏపీఎం సుధాకర్ తెలిపారు. ఉదయం 11గంటలకు నిర్వహించే సమావేశానికి గ్రామ సంఘాల పాలకవర్గ సభ్యులు, అతిథులు, సిబ్బంది సకాలంలో హాజరై మండల సమైక్య అభివృద్ధికి సలహాలు, సూచనలు అందించాలని కోరారు.

ఊరూరా ఘనంగా పోచమ్మ బోనాలు


నెక్కొండలో బోనాలతో వెళుతున్న మహిళలు


తిమ్మంపేటలో బోనాలతో వెళుతున్న మహిళలు


ఖానాపురంలో బోనాలతో బారులు తీరిన భక్తులు


రుద్రగూడెంలో పోచమ్మతల్లికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు

ఖానాపురం : మండలంలోని ఖానాపురం, రాగంపేట, రంగాపురం, పెద్దమ్మగడ్డ, కొత్తూరు గ్రామాల్లో పోచమ్మబోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుల్లతో పోచమ్మగుడిలో బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

నెక్కొండలో...

నెక్కొండ : మండలకేంద్రంలో బుధవారం ప్రజలు బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. అలంకరించిన బోనాలతో పోచమ్మ తల్లి గుడికి భక్తులు చేరుకుని మొక్కులు చెల్లించుకున్నారు. పండుగ సందర్భంగా అధికారులు ఆలయాన్ని విద్యుత్ లైట్లతో అలంకరించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేశారు. సర్పంచ్ విక్టొరియామాణిక్యం పర్యవేక్షించారు.

నల్లబెల్లిలో...

నల్లబెల్లి : మండలంలో పోచమ్మతల్లి బోనాలు ఊరూర ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోని ప్రజలు బోనాలతో ఆలయాలకు తరలివెళ్లి మొక్కులు సమర్పించారు. భక్తుల సౌకర్యార్థం ఆయా సర్పంచ్‌లు ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

దుగ్గొండిలో...

దుగ్గొండి : మండలంలోని తిమ్మంపేట, శివాజీనగర్ గ్రామాల్లో బోనాల పండుగను ఘనంగా జరుపుకున్నారు. బోనాలు ఎత్తుకొని పొచమ్మ దేవాలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు దేవాలయం దగ్గర ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సర్పంచ్ నరహరి రమాదేవి, జడ్పీటీసీ సుకిన రజిత, ఉపసర్పంచ్ లింగంపల్లి ఉమాదేవి, గ్రామస్థులు పాల్గొన్నారు.

చెన్నారావుపేటలో...

చెన్నారావుపేట : మండలంలోని పలు గ్రామాల్లో పోచమ్మ బోనాల వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మహిళలు పోచమ్మతల్లి బోనాలను ఎత్తుకొని దేవాలయానికి వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు.

పర్వతగిరిలో...

పర్వతగిరి : మండలకేంద్రంతో పాటు చింతనెక్కొండలో పోచమ్మతల్లి బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. బోనాలను ఎత్తుకుని ఊరేగింపుతో వెళ్లి పోచమ్మకు బోనాలను సమర్పించారు. కొందరు భక్తులు మేకలతో కావళ్లు తీసుకుని దేవతకు సమర్పించారు. మండలకేంద్రంలో సర్పంచ్ విజయలక్ష్మి మహిళలతో కలిసి బోనాలతో తరలివెళ్లారు.

వన సంరక్షణ అందరి బాధ్యత : పెద్ది సుదర్శన్‌రెడ్డి

నెక్కొండ : వన సంరక్షణ అందరి బాధ్యతగా స్వీకరించాలని రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని చంద్రుగొండ శ్మశాన వాటిక ఆవరణలో బుధవారం జరిగిన హరితహారంలో ఆయన పాల్గొని మొక్కలు నాటి మాట్లాడారు.

దుగ్గొండిలో...

దుగ్గొండి : మండలంలోని నాచినపల్లి నుంచి పొనకల్ వరకు ప్రధాన రహదారిపై బుధవారం పంచాయతీరాజ్ అధికారులు మొక్కలు నాటారు. ఈసందర్భంగా జడ్పీటీసీ సుకిన రజిత పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్, ఏవో దయాకర్, పీఆర్ ఏఈ వెంకటేశ్వర్లు, ఎఫ్ఏ జయ, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేటలో...

వర్ధన్నపేట : మండల కేంద్రంలోని ఫుస్కోస్ ఉన్నత పాఠశాలలో వర్ధన్నపేట సీఐ ఆదినారాయణ, ఎస్ఐ ఉపేందర్ మొక్కలను నాటారు.


చంద్రుగొండలో మొక్కలు నాటుతున్న పెద్ది

ఆలయాల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన


పూర్ణకుంభంతో ఎమ్మెల్యేను స్వాగతిస్తున్న అర్చకులు

పర్వతగిరి : మండలంలోని చౌటపెల్లిలో రామాలయం, శివాలయం నిర్మాణాలకు బుధవారం ఎమ్మెల్యే అరూరి రమేష్, మాజీఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, మాజీమేయర్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు కలిసి భూమిపూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. గ్రామస్థులు ఇచ్చిన భూమి విరాళంతో ఆలయాలను నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వంగాల సంధ్యారాణి, ఎంపీటీసీ మిట్టపెల్లి పద్మసాయిలు, ఆలయ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

రూ.10 వేల ఆర్థిక సాయం

మండలంలోని ఏనుగల్లు గ్రామశివారు మాల్యాతండాకు చెందిన బానోత్ భాస్కర్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందడంతో ఆయన కుటుంబసభ్యులను ఎమ్మెల్యే రమేష్ పరామర్శించారు. వారి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సాయం అందించారు.

టీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శుల ఎన్నిక


సమావేశంలో పాల్గొన్న టీఆర్ఎస్ నాయకులు

రాయపర్తి : మండల పార్టీ కార్యాలయంలో టీఆర్ఎస్ మండల కమిటీనీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా జీనుగు అనిమిరెడ్డిని, ప్రధాన కార్యదర్శి రంగు కుమార్‌గౌడ్, మండల అభివృద్ధి కమిటీ అధ్యక్షుడిగా మునావత్ నర్సింహనాయక్‌ను నియమించడం జరిగిందని టీఆర్ఎస్ మండల ఎన్నికల ఇన్‌చార్జి, జిల్లా నాయకుడు కాకిరాల హరిప్రసాద్ తెలిపారు. సభ్యులను ఎమ్మెల్యే ఆదేశాల మేరకు అన్ని వర్గాల వారిని సమన్వయం చేస్తూ పూర్తి కమిటీని త్వరలో నియమిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ నయీం, సర్పంచ్ ఉస్మాన్, గోవర్ధన్‌రెడ్డి, ప్రభాకర్, నర్సయ్య, వనజరాణి, శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లయ్య, సత్యం, ప్రభాకర్, జతురాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

దమ్మన్నపేట ఆటో యూనియన్ నూతన కమిటీ

వర్ధన్నపేట : మండలంలోని దమ్మన్నపేట ఆటో యూనియన్ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా న్యాలం కుమారస్వామి, ఉపాధ్యక్షుడిగా చీరబోయిన ప్రభాకర్, కోశాధికారిగా కుంటాల సారయ్య, ముఖ్య సలహాదారులుగా అంకేశ్వరపు శ్రావణ్, గుండె రాజుతో పాటు కార్యకర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వ ప్రాధాన్యం : ఎమ్మెల్యే

వర్ధన్నపేట : ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని భారతి కళాశాల ప్రాంగణంలో టీఆర్ఎస్వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. టీఆర్ఎస్వీ చురుకుగా పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు తిప్పికొడుతూ ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు మనబడి - మన బాధ్యత కార్యక్రమాన్ని రూపొందించామన్నారు. అనంతరం ఆవరణలో మొక్కలను నాటారు.


సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రమేష్

నేటి నుంచి 'ఉపాధి' సామాజిక తనిఖీలు

రాయపర్తి : మండలంలోని 23 గ్రామాల్లో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో చేపట్టిన రూ.5 కోట్ల 64 లక్షలకు సంబంధించిన పనులపై నేటి(గురువారం) నుంచి పదవ సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఏపీవో ఫాతిమామేరి, ఎస్ఆర్పీ నర్సయ్య తెలిపారు. బుధవారం మండలకేంద్రం నుంచి 11 సామాజిక తనిఖీ బృందాలు తరలివెళ్లాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2016 ఏప్రిల్ నుంచి 2017 మే 31 వరకు వ్యక్తిగత మరుగుదొడ్లు, సేద్యపు కుంటలు, చేపల చెరువు తవ్వకాలపై పది రోజులు తనిఖీలు నిర్వహిస్తారన్నారు. అనంతరం గ్రామసభలు నిర్వహించి ప్రజావేదికలో వారి పరిస్థితులను వెల్లడిస్తారన్నారు.

మోడల్ స్కూల్‌లో దుస్తుల పంపిణీ

చెన్నారావుపేట : మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్‌లోని విద్యార్థులకు బుధవారం ఎంపీపీ జక్క అశోక్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచి, పాఠశాలలను పరిరక్షించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాంరెడ్డి, ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెట్లను రక్షించుకునే బాధ్యత అందరిది

ఏసీపీ సుదీంద్ర


మొక్కలు నాటుతున్న ఏసీపీ సుదీంద్ర, ఎస్సై సుధాకర్

పరకాల రూరల్‌: హరితహారం కార్యక్రమం 3వ విడతలో భాగంగా పరకాల మండలంలోని చౌటుపర్తి గ్రామంలో ప్రాథమిక విద్యార్థులు ఎస్సై సుధాకర్‌తో కలసి ఏసీపీ సుదీంద్ర మొక్కలు నాటారు. గ్రామస్థులకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ సుదీంద్ర మాట్లాడుతూ మానవ మనుగడను జీవంపోసే చెట్లను సంరక్షించుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాలని పేర్కొన్నారు. గ్రామంలోని వారంతా తమ విధిగా తమ ఇంటి ఆవరణంలో 20 నుంచి 30 మొక్కలు నాటి వాటిని కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గోగుల మంగ, ఎంపీటీసీ తలపంగ సమ్మయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయలు, విద్యార్థులు,గ్రామస్థులు పాల్గొన్నారు.

కొత్తగూడెంలో...

సంగెం: ప్రతీ వ్యక్తి విధిగా మొక్కలను నాటడం వల్ల వాతావరణంలో పలు మార్పులు వస్తాయని మామునూరు ఏసీపీ శోభన్‌కుమార్ చెప్పారు. బుధవారం మండలంలోని కొత్తగూడెం గ్రామంలో హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న హరితహారాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతీ వ్యక్తి తన వంతు బాధ్యతగా మొక్కలను నాటి వాటి పరిరక్షణను తీసుకోవాలని చెప్పారు. మొక్కల పెంపకం వలన ఆయా ప్రాంతాల్లోని వ్యక్తులు ఆరోగ్యవంతులుగా ఉండే అవకాశాలు ఉంటాయని చెప్పారు. కార్యక్రమంలో పర్వతగిరి సీఐ సత్యనారాయణ, సంగెం ఎస్సై దీపక్, సర్పంచ్ వాసం సాంబయ్య, ఎంపీటీసీ గన్ను శారద, ఉపసర్పంచ్ చంద్రమౌళితో పాటు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలి


ఎంపీ పసునూరి దయాకర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న దామెర టీఆర్‌ఎస్ నేతలు

దామెర: బంగారు తెలంగాణలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ కోరారు. ఎంపీ దయాకర్ జన్మదినాన్ని బుధవారం హన్మకొండలోని తన నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల టీఆర్‌ఎస్ నేతలు దయాకర్‌ను కలిసి, పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు జాకీర్ అలీ, శంకర్, కాంతాల కేశవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు నేరేళ్ల కమలాకర్‌రెడ్డి, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ సెక్రటరీ పల్లెపాడు దామోదర్, ఎంపీటీసీ కన్నెబోయిన రమేష్, రాజు, తదితరులు ఉన్నారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు: వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్‌ను మర్యాద పూర్వకంగా సర్వోదయ యూత్ కార్యదర్శి పల్లెపాడ్ దామెదర్, టీఆర్‌ఎస్ దామెర అధ్యక్షుడు జాకీర్‌అలీ, ఆత్మకూరు కార్యదర్శి కాంతాల కేశవరెడ్డి తదితరులు కలిసి జన్మదిన శుభాకంక్షాలు తెలిపారు.

‘సేవాస్ఫూర్తి భావితరాలకు ఆదర్శనీయం’

రేగొండ: ఆధునిక సమాజంలో సేవాదృ క్పథం భావితరాలకు ఆదర్శనీయంగా నిలుస్తుందని భూపాలపల్లి డీఆర్‌పీవో పోరిక మోహన్‌లాల్ పేర్కొన్నారు. బుధవారం మండలంలోని దమ్మన్నపేట ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన ప్రముఖ డాక్టర్ అప్పాల సుధాకర్, ఇంద్ర దంపతులు నోట్‌బుక్‌లు, బెల్టులు, షూలను విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా ఏ ర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఆర్‌పీవో మోహన్‌లాల్ మాట్లాడు తూ కన్నతల్లి లాంటి ఊరి సంక్షేమం కోసం డాక్టర్ సుధాకర్, ఇంద్ర దంపతులు పరితపించడం అభినందనీయమన్నారు. ఉత్తమ మైన విద్యా బోధన ప్రభుత్వ పాఠశాలల్లోనే కొనసాగుతుందన్నారు. పరిపూర్ణమైన వికాసం ప్రైవేట్ పాఠశాలల్లో కరువైందన్నారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం బహిరంగ మలమూత్ర విసర్జన చేయడం మానుకోవాలన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న మరుగుదొడ్ల నిర్మాణ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సినిమాలు

● **నర్సంపేట**

రాంరాజ్: శమంతకమణి
జయశ్రీ : దువ్వాడ జగన్నాథమ్
అరవింద : నిన్నుకోరి

● **పరకాల**

జయ డీలక్స్: ఫిదా
కాకతీయ: గౌతమ్‌నందా
నటరాజ్ : దండుపాళ్యం-2

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కోల్‌మైన్స్ పెన్షనర్లకు రూ.10వేలు ఇవ్వాలి

కోల్‌మైన్స్ పెన్షనర్ల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ

వడ్డెపల్లి (హన్మకొండ) : కోల్‌మైన్స్ పెన్షనర్లకు కనీస పెన్షన్ రూ.10వేలు చెల్లించాలని కోల్‌మైన్స్ పెన్షనర్ల సంఘం ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి చిదురాల సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హన్మకొండ పబ్లిక్ గార్డెన్స్‌లో సిహెచ్.సామెల్ అధ్యక్షతన బుధవారం నిర్వహించిన కోల్‌మైన్స్ పెన్షనర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వీఆర్ఎస్, గోల్డెన్ షేక్ హ్యాండ్ ద్వారా పదవీ విరమణ పొందిన వారికి ఉచితంగా వైద్యసేవలు అందించాలని కోరారు. 10వ వేజ్‌బోర్డ్ కిందికి పెన్షన్ విధానం తీసుకురావాలని కోరారు. 1998లో పదవీ విరమణ పొందిన వారికి రూ.350 పెన్షన్ ఇవ్వడం అన్యాయమని అన్నారు. ఈ సమావేశంలో పి.రాజయ్య, విక్రమ్‌కుమార్, ఉపేందర్, సుధాకర్, ఎం.నారాయణ, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

'కార్మికులు పథకాలను వినియోగించుకోవాలి'



మాట్లాడుతున్న బీడీ కార్మిక సంక్షేమ సంస్థ జాతీయ వెల్ఫేర్ బోర్డు సభ్యుడు కె.శ్రీనివాస్

కరీమాబాద్ (వరంగల్) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను బీడీ కార్మికులు వినియోగించుకోవాలని బీడీ కార్మిక సంక్షేమ సంస్థ జాతీయ వెల్ఫేర్ బోర్డు సభ్యుడు కె.శ్రీనివాస్ అన్నారు. వరంగల్ కరీమాబాద్‌లో మాజీ కార్పొరేటర్ కుసుమ సతీష్ ఆధ్వర్యంలో బుధవారం బీడీ కార్మికుల సంక్షేమ పథకాలు, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ బీడీ కార్మికుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, నూతన గృహ నిర్మాణం, బీమా పథకాలు, కార్మికుల పిల్లలకు వివాహలు, కాన్పులు తదితరాలపై కేంద్ర ప్రభుత్వ స్కీంలను వివరించారు. కార్మికులకు బీడీ కంపెనీలు పీఎఫ్ చెల్లించే విధానాన్ని వివరించారు. ఏమైనా సమస్యలు ఉంటే తీర్చే విధంగా కృషి చేస్తానని బీడీ కార్మికులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కొడిపాక సాంబయ్య, బైరి శ్యాంసుందర్, గోనె రాజయ్య, పరిమెల్ల లింగమూర్తి, మామిడి కుమారస్వామి, సామల రమేష్‌బాబు, మాటేటి నరేందర్, మాడిశెట్టి తిరుపతయ్య, బీడీ కార్మికులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వచ్చేదాకా ఉద్యమం

● టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి ● నర్సంపేట పట్టణంలో టీడీపీ నేతల ఒక రోజు దీక్ష



నర్సంపేట దీక్షలో మాట్లాడుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి

నర్సంపేట (వరంగల్ రూరల్ జిల్లా) : జిల్లాలో ఆరు మండలాలతో పెద్ద నియోజకవర్గమైన నర్సంపేటలో కలెక్టరేట్ ఏర్పాటుచేసే వరకు రాజకీయాల కతీతంగా ఉద్యమం కొనసాగించాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి రేవూరి ప్రకాశ్‌రెడ్డి పిలుపు నిచ్చారు. నర్సంపేటను వరంగల్‌రూరల్ జిల్లా కేంద్రంగా ప్రకటించాలని కోరుతూ పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహం ఎదుట బుధవారం టీడీపీ ఆధ్వర్యంలో ఒక రోజు దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు జేఏసీ, అఖిలపక్షం, వ్యాపారులు, విద్యా సంస్థల నిర్వాహకులు సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ రాష్ట్రంలో 31 జిల్లాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వం వరంగల్‌రూరల్ జిల్లాకు కేంద్రాన్ని ప్రకటించకపోవడం దురదృష్టకరమన్నారు. మెడికల్ కళాశాల మినహా రాష్ట్రంలో రెండో విద్యా కేంద్రంతోపాటు రెవెన్యూ డివిజన్, అన్ని శాఖల కార్యాలయాలు, పాకాల పర్యాటక కేంద్రం కలిగి అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందున్న నర్సంపేటలో కలెక్టరేట్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు.

పరకాలను జయశంకర్, వర్ధన్నపేటను వరంగల్ అర్బన్ జిల్లాల్లో కలిపి నర్సంపేటను జిల్లా కేంద్రంగా ప్రభుత్వం ప్రకటించాలని రేవూరి ప్రకాశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. నర్సంపేటను జిల్లా కేంద్రం చేస్తే చిన్న, భారీ తరహా పరిశ్రమలు ఏర్పడి నిరుద్యోగులకు ఉపాధితో పాటు పర్యాటక, అభివృద్ధి పరంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు.పూర్వ వరంగల్ జిల్లాలో జరగని విధంగా నర్సంపేట టీడీపీ ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి చెందిందని తెలిపారు. నర్సంపేటలో జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతూ ముఖ్యమంత్రిపై అధికార పార్టీ నాయకులు ఒత్తిడి తీసుకురావాలని బాలాజీ విద్యా సంస్థల అధిపతి డాక్టర్ ఎ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి కోరారు.

జేఏసీ రాష్ట్ర కోఆర్డినేటర్ అంబటి శ్రీనివాస్ మాట్లాడుతూ వరంగల్ రూరల్ జిల్లాకు కేంద్రం ఏర్పాటుచేయడానికి ముఖ్యమంత్రికి తీరిక దొరకడం లేదా? ప్రశ్నించారు. ఒక రోజు దీక్ష చేపట్టిన రేవూరికి పూలమాల వేసి జేఏసీ పక్షాన సంఘీభావం తెలిపారు. పరకాల, వర్ధన్నపేట నియోజకవర్గాలను కలిపి నర్సంపేటనే జిల్లాకేంద్రంగా ఏర్పాటు చేసేందుకు పాటుపడుతానిని చెప్పిన టీఆర్ఎస్ నాయకుడు పెద్ది సుదర్శన్‌రెడ్డి ఎందుకు పెదవి విప్పడం లేదని శ్రీనివాస్ ప్రశించారు.

ఈకార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రాజేశ్వరరావు, వైఎస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షుడు నాడెం శాంతి కుమార్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు శ్రీరాం ఈశ్వరయ్య, శింగిరికొండ మాధవశంకర్, దుబ్బ రమేష్, రెడ్డి సంఘం నుంచి ఎర్ర జగన్మోహన్‌రెడ్డి, అడ్తి అసోసియేషన్ నుంచి ఏడాకుల మల్లారెడ్డి, శ్రీరాముల శంకరయ్య, జేఏసీ నాయకులు ఎస్ కె.జావీద్, బొనగాని రవీందర్, నంగారభేరి నాయకులు తేజావత్ వాసునాయక్, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మసూద్ అలీ, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సాంబయ్య, నాయకులు ఎర్ర యాకుబ్‌రెడ్డి, అజ్మీరా శ్రీనివాస్, వేముల బొందయ్యగౌడ్, కొయ్యడి సంపత్, ఎమ్డీ మహబూబ్‌ఖాన్, గౌడ సంఘం నుంచి సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

బాలకార్మికుల మోముల్లో చిరునవ్వులు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో 'ఆపరేషన్ ముస్కాన్' సక్సెస్

1,639 మంది బాలకార్మికులకు విముక్తి

■ ఆంధ్రజ్యోతి, హన్మకొండ

ముస్కాన్ అంటే చిరునవ్వు... బాలకార్మికుల ముఖాల్లో చిరునవ్వులను చూడాలన్న లక్ష్యంతో చేపట్టిన కార్యక్రమం ఇది... వెట్టిచాకిరి నుంచి విముక్తి పొందిన బాలకార్మికుల మోముల్లో నిజంగానే చిరునవ్వులు చిందుతున్నాయి... ఉమ్మడి వరంగల్ జిల్లాలో మూడేళ్ల క్రితం చేపట్టిన ముస్కాన్ విజయవంతంగా అమలవుతోంది. ఆశించిన సత్ఫలితాలను ఇస్తోంది. బాలకార్మికులకు విముక్తి కలిగించే దిశగా సాగుతోంది. గత మూడేళ్లలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో 1,639 మంది బాలకార్మికులకు విముక్తి కలిగించారు. ఈ సంవత్సరం జూలై 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్-3 ద్వారా 185 మంది బాలకార్మికులకు స్వేచ్ఛ కల్పించారు.

ఏటా రెండు విడతలుగా..

ముస్కాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టింది. బాలకార్మిక వ్యవస్థ నుంచి పిల్లలకు విముక్తి కల్పించాలని, ప్రతీ పిల్లవాడు బడిలో ఉండాలని, తప్పిపోయిన పిల్లలను, పారిపోయి వచ్చిన పిల్లలను తల్లిదండ్రుల వద్దకు చేర్చాలని, బాల్యవివాహాలను నిరోధించి, అనాథ పిల్లలకు ఆశ్రయం కల్పించి వారి కోసం ప్రత్యేకంగా ఉన్న జువనైల్ జస్టిస్ చట్టాన్ని(జేజే యాక్టు) పగడ్బందిగా అమలుపర్చి పిల్లలకు అందమైన బాల్యాన్ని బహుమతిగా అందించాలన్న లక్ష్యంతో ప్రతీ సంవత్సరం రెండు విడతల ఈ ఆపరేషన్‌ను చేపడుతున్నారు.



జనవరి 1నుంచి 31వరకు చిరునవ్వు, జూలై 1నుంచి 31వ తేది వరకు ముస్కాన్ పేర్లతో ఈ ఆపరేషన్‌ను నిర్వహిస్తున్నారు. బాలకార్మికులను గుర్తించేందుకు ప్రతీ విడత నెల రోజుల పాటు ప్రత్యేక డ్రైవ్‌గా ఈ ఆపరేషన్ నిర్వహిస్తారు. 2014లో ముస్కాన్ ప్రారంభం కాగా ఆ సంవత్సరం రెండవ అర్ధ భాగంలో 95 మంది బాలకార్మికులకు విముక్తి కలిగించారు. 2015లో 500 మందికి, 2016లో 438 మందికి, 2017 జనవరిలో 421మందికి, జూలై నెలలో 185 మందికి విముక్తి కలిగించారు.

సంయుక్తంగా..

సీడబ్ల్యుసీ, ఐసీడీఎస్, పోలీసు శాఖ, చైల్డ్‌లైన్-1098, ఐసీపీఎస్, కార్మిక శాఖ సంయుక్తంగా ఈ ఆపరేషన్ ముస్కాన్‌లో పాలుపంచుకుంటున్నాయి. వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న బాలకార్మికులకు చాకిరి నుంచి విముక్తి కలిగించేందుకు చర్యలు తీసుకుంటున్నాయి. ఎన్ని ఒత్తిడులు వచ్చినా నిబంధనలకు విరుద్ధంగా పిల్లలను పనిలో పెట్టుకున్న వ్యాపారస్తులపై కేసులు పెట్టి ఎఫ్ఐఆర్ బుక్ చేయిస్తున్నాయి. వివిధ వ్యాపార సంస్థలు, కంపెనీల యజమానులు, వ్యాపారస్థులు ఎక్కువ మంది పిల్లలను ఇతర రాష్ట్రాలైన ఒరిస్సా, యూపీ, బీహార్ నుంచి తీసుకువచ్చి బాలకార్మికులుగాపనిలో పెట్టుకుంటున్నారు. ఇటుకల బట్టీలు, మిల్లులు, భవన నిర్మాణం, హోటల్స్ తదితర వాటిల్లో ఈ పిల్లలు కూలీలుగా పనిచేస్తున్నారు.

జరిమానా, కేసులు..

ఆపరేషన్ ముస్కాన్ ద్వారా ఇటువంటి పిల్లలను గుర్తించి విముక్తి కలిగిస్తారు. తగిన రక్షణ కల్పిస్తారు. వీరిని పనిలో పెట్టుకున్నందుకు యజమానులపై కేసులు నమోదు చేస్తారు. పెద్ద మొత్తంలో జరిమానా విధిస్తారు. అలా వసూలైన డబ్బును ఈ బాలకార్మికుల సంక్షేమానికే ఖర్చు చేస్తారు. దీంతో యజమానుల్లో భయం ఏర్పడుతోంది. ఇంకోసారి పిల్లలను పనిలో పెట్టుకోవడం ద్వారా వారిని బాలకార్మికులుగా మార్చరాదన్న భావన ఏర్పడింది. ఫలితంగా ఇటీవల కాలంలో ఉమ్మడి జిల్లాలో బాలకార్మికులను పనిలో పెట్టుకోవడం కొంత మేరకు తగ్గుముఖం పట్టినట్టు కనిపిస్తోంది.

ఈ సంవత్సరం జనవరిలో 421 మంది బాలకార్మిక పిల్లలకు విముక్తి కల్పిస్తే జూలై నెలలో 185 మంది పిల్లలకు తగ్గిపోయింది.

పునరావాసం..

ఇలా చాకిరి నుంచి విముక్తి పొందిన పిల్లలను తల్లిదండ్రులకు అప్పగించడమే కాకుండా వారికి కౌన్సిలింగ్ కూడా ఇచ్చారు. ఈ ఆపరేషన్‌లో భాగంగానే మధ్యలో బడిమానేసిన పిల్లలను కూడా గుర్తించి తిరిగి స్కూళ్ళలో చేర్పిస్తున్నారు. మంచి కార్యాచరణ, సంబంధిత విభాగాల సమష్టి కృషితో ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం అవుతోంది.

పిల్లలను పనిలో పెట్టుకోవడం నేరం

కె.అనితారెడ్డి, సీడబ్ల్యుసీ చైర్‌పర్సన్



ప్రతీ ఒక్కరు పిల్లల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలి. పిల్లలను పనిలో పెట్టుకోవడం అంటే వారి హక్కులకు భంగం కలిగించడమే. బాల్యవివాహాలను చేయడం లేదా ప్రోత్సహించడం, అక్రమంగా పిల్లలను దత్తత తీసుకోవడం చట్టరీత్యా నేరం. ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడినా చట్టరీత్యా శిక్షార్హులవుతారు. పిల్లల హక్కులకు, వారి భద్రతకు ఎలాంటి భంగం కలిగినా సీడబ్ల్యుసీ సహించదు. పిల్లలు ఎక్కడైనా సమస్యల్లో ఉంటే 1098 లేదా 9177362072కు ఫోన్ చేయవచ్చు. వరంగల్ ఆటోనగర్ జువైనల్ హోంలో ఉన్న సీడబ్ల్యుసీ కార్యాలయానికి నేరుగా వచ్చి ఫిర్యాదు చేయవచ్చు.



లక్నెపల్లిలోని రైస్‌మిల్లులో స్వాధీనం చేసుకున్న పురుగు మందులను పరిశీలిస్తున్న జేడీఏ ఉష

రూ.43లక్షల పురుగు మందులు స్వాధీనం

నర్సంపేట కేంద్రంగా ఇతర జిల్లాలకు.. జిల్లా వ్యవసాయాధికారి ఆధ్వర్యంలో దాడులు

నర్సంపేట (వరంగల్ రూరల్ జిల్లా) : నర్సంపేట కేంద్రంగా మండలంలోని మహేశ్వరం, లక్నెపల్లి ప్రాంతాలకు చెందిన వ్యక్తులు లైసెన్ లేకుండా పురుగు మందులను మహబూబాబాద్, సూర్యాపేట,వరంగల్ తదితర జిల్లాలకు తరలించి అమ్మకాలు జరుపుతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఈక్రమంలో మహేశ్వరం, లక్నెపల్లి గ్రామస్థులు ఇచ్చిన సమాచారం మేరకు వ్యవసాయ అధికారులు బుధవారం దాడులు నిర్వహించి రూ.43లక్షల విలువైన వివిధ రకాల పురుగు మందులను స్వాధీనం చేసుకున్నారు.

జిల్లా వ్యవసాయాధికారి ఉష ఏడీఏ శ్రీనివాస్‌రావు, ఏవో యాదగిరి, ఏఈవో మెండు అశోక్‌తో కలిసి నర్సంపేట మండలం మహేశ్వరం, లక్నెపల్లి గ్రామాల్లో అక్రమంగా నిల్వ చేసిన పురుగు మందులను బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లక్నెపల్లిలోని దుర్గేశ్వర రైస్‌మిల్లు గోదాములో నిల్వ ఉన్న 5,018 కిలోల ఫ్లోరైడ్ మందులను, 20 లీటర్ల గ్లైకోనెట్, 250 లీటర్ల క్లోరిఫైరిపాస్, 66 లీటర్ల ఎండి మిథాలిన్, 800లీటర్ల సైహోత్రిన్ పురుగు మందు డబ్బాలను పరిశీలించారు. అలాగే మహేశ్వరానికి చెందిన కర్ణాకర్‌అనే వ్యక్తి ఇంట్లో 410 కిలోల అడ్రాజిన్ కలుపు మందు, 580 లీటర్ల మిథాలిన్ అనే కలుపు మందును స్వాధీనం చేసుకున్నట్లు ఉష వివరించారు. లక్నెపల్లి శివారు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో నిల్వ చేసిన 7,750 కిలోల ఫ్లోరైడ్ గుళికల డబ్బాలు, 5వేల కిలోల నీమ్‌గోల్డ్ గుళికలు స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. మొత్తం మూడు ప్రాంతాల్లో రూ.43లక్షల విలువైన పురుగు మందులను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. ఈ పురుగు మందులను పరీక్షల నిమిత్తం పంపిస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి ఉష పేర్కొన్నారు.

జాతీయ గిరిజన విశ్వవిద్యాలయం ములుగులోనే

● గట్టమ్మ వద్ద ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన సబ్‌కలెక్టర్ ● మొదటి విడతగా 120 ఎకరాల కేటాయింపునకు సన్నాహాలు

ములుగు (జయశంకర్ జిల్లా) : ప్రతిష్టాత్మక జాతీయ గిరిజన విశ్వవిద్యాలయానికి ములుగు వేదిక కానుంది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం కేటాయించిన గిరిజన వర్సిటీ ములుగు సమీపంలోని గటమ్మ దేవాలయం పరిసరాల్లో నిర్మించేందుకు సానుకూలత వ్యక్తం చేస్తూ సంకేతాలు అందాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 23న కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుఖ్‌బీర్‌సింగ్ నేతృత్వంలోని ప్రత్యేక బృందం స్థల పరిశీలనకు వచ్చిన విషయం తెలిసిందే.

గట్టమ్మ దేవాలయ పరిసరాలను పరిశీలించిన వారు సంతృప్తి వ్యక్తం చేశారు. దీంతో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సోమేష్‌కుమార్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అనుకూల పరిస్థితులను ప్రత్యేకబృందానికి వివరించారు. సంతృప్తి వ్యక్తం చేసిన బృందం కేంద్రానికి నివేదిక సమర్పించింది. ఈనేపథ్యంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి బెన్హర్ మహేష్‌దత్ ఎక్కా ఆదేశాల మేరకు బుధవారం ములుగు సబ్‌కలెక్టర్ వీపీ.గౌతమ్ గట్టమ్మ పరిసరాలను పరిశీలించారు.

357 ఎకరాల ప్రభుత్వ భూమి..

గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు గట్టమ్మ దేవాలయ పరిసర ప్రదేశం అనుకూలమైందిగా గుర్తించిన కేంద్రంబృందం సూచనల మేరకు అక్కడి 837 సర్వే నెంబర్‌లో 357 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు ములుగు రెవెన్యూ అధికారులు గుర్తించారు. అయితే ఈ సర్వే నెంబర్‌లో గతంలోనే ఎక్కువ మొత్తం పేదలకు అసైన్డ్ చేశారు. సబ్‌కలెక్టర్ వీపీ.గౌతమ్ తహసీల్దార్ ఎం.శ్రీనివాస్, సర్వేయర్ రాజారమేష్‌తో కలిసి బుధవారం జరిపిన సర్వేలో 120ఎకరాలు ఎవ్వరి ఆధీనంలో లేనట్లు తేల్చారు. మొదటి విడతగా ఈ భూమిని యూనివర్సిటీ కోసం కేటాయించేందుకు నిర్ణయించారు. మిగతా అసైన్డ్ భూమి సేకరణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.కాగా, వర్సిటీ ఏర్పాటుకు 500 ఎకరాలు అవసరం కాగా, ప్రస్తుతం ప్రభుత్వ స్థలం 357 ఎకరాలే ఉంది. మిగతా 143 ఎకరాలను పక్కనే ఉన్న అటవీశాఖ ఆధీనంలోని భూములను సేకరించనున్నారు. ఇందుకోసం భూమికి భూమి కేటాయించాల్సి ఉండగా మండలంలో ఏఏ ప్రాంతాల్లో రెవెన్యూ స్థలాలు ఉన్నాయి? అటవీశాఖకు ఎక్కడ కేటాయించాలి? అనే విషయాలపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది.



గట్టమ్మ వద్ద గల ప్రభుత్వ భూమిలో మ్యాప్‌ను పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ వీపీ గౌతమ్

ములుగుకు జాతీయ స్థాయి గుర్తింపు..

గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుతో ములుగుకు జాతీయ స్థాయి గుర్తింపు లభించనుంది. దేశంలో తొలి గిరిజన వర్సిటీ మధ్యప్రదేశ్‌లోని అమరకంటక్‌లో ఉండగా, ములుగులో ఏర్పాటయ్యే వర్సిటీ రెండోదిగా రికార్డుల కెక్కనుంది. ఆదివాసీ సంప్రదాయాలతో రెండేళ్లకోసారి జరిగే మేడారం జాతర ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన మేళాగా ప్రాచుర్యం పొందిన నేపథ్యంలో ట్రైబల్ వర్సిటీ ఏర్పాటుతో ఈ ప్రాంతానికి మరింత వన్నె వచ్చినట్లవుతుంది. ఈ ప్రభావం వెనుకబాటుకు గురైన ములుగు అభివృద్ధికి దోహదపడుతుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.



భారీ చెట్టును తొలగిస్తున్న స్థానికులు

భారీ వర్షానికి నేలకొరిగిన వృక్షాలు

తాడ్వాయి(జయశంకర్ జిల్లా) : తాడ్వాయి మండలకేంద్రంలో బుధవారం ఉదయం కురిసిన భారీ వర్షానికి కాటాపూర్ రహదారిపై భారీ వృక్షాలు నేల కూలాయి. ఇటీవల మిషన్ భగీరథ పైపులైన్, ఇంటర్నెట్ సౌకర్యం కోసం కందకాలు తీస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి రోడ్లపై చెట్లు పడిపోవడంతో రాకపోకలు స్తంభించి పెద్ద సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. స్థానికులు, సంబంధిత అధికారులు పడిపోయిన చెట్లను తొలగించి వాహన రాకపోకలను పునరుద్ధరించారు.

బీ ఫార్మసీ, ఎల్‌ఎల్‌బీ ఫలితాల విడుదల

కేయూ క్యాంపస్(కాళోజీ జంక్షన్) : కాకతీయ యూనివర్సిటీ పరిధిలో గత మార్చి నెలలో జరిగిన బీఫార్మసీ మూడవ సంవత్సరం మొదటి సెమిస్టర్, మూడు సంవత్సరాల ఎల్‌ఎల్‌బీ మొదటి సెమిస్టర్, ఐదు సంవత్సరాల ఎల్‌ఎల్‌బీ మొదటి సెమిస్టర్ పరీక్షల ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. ఈ మేరకు కేయూ పరీక్షల నియంత్రణాధికారులు ఎస్.మహేందర్‌రెడ్డి, వి.రాంచంద్రం తెలిపారు. ఆయా గ్రూపుల విద్యార్థులు మార్కుల జాబితాలను వెబ్‌సైట్ నుంచి పొందవచ్చునని వారు పేర్కొన్నారు.

ఉత్తమ పర్యాటక కేంద్రంగా పాకాల అభివృద్ధి

కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్

సరస్సు కట్టపై బ్యాటరీ వాహనం, సైకిల్ సవారి ప్రారంభం



పాకాల సరస్సు కట్టపై బ్యాటరీ వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

ఖానాపురం(వరంగల్ రూరల్ జిల్లా) : దేశంలోనే ఉత్తమ పర్యాటక కేంద్రంగా పాకాల అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ అన్నారు. మండలంలోని పాకాల సరస్సు వద్ద బుధవారం అటవీశాఖ, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఆధ్వర్యంలోనిర్వహించిన హరితవనాలు కార్యక్రమంలో భాగంగా సంగెం కాలువ సమీపంలో సీసీఎఫ్ ఎంజే అక్బర్, సీపీ సుధీర్‌బాబు, డీసీపీ ఇస్మాయిల్, డీఆర్‌డీవో శేఖర్‌రెడ్డి, డీఎఫ్‌వో పురుషోత్తం హరితహారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా పాకాలలో అటవీశాఖ అతిథిగృహంతో పాటు కట్టపై నూతనంగా ఏర్పాటు చేసిన బ్యాటరీ వాహనం, సైకిళ్లను, బోరుమోటర్, సోలార్ లైట్ల ప్రారంభించారు. కొద్దిసేపు సైకిళ్లపై సరదాగా తిరిగారు. అనంతరం పాకాల అటవీ ప్రాంతంలో కలెక్టర్‌తో పాటు అధికారులు సీడ్‌బాల్స్‌ను చల్లారు.

పాకాలలో కాలుష్యం నివారణ కోసం బ్యాటరీ వాహనం, సైకిళ్లను ప్రవేశపెట్టినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. శారీరక, మానసిక ఉల్లాసం సైక్లింగ్‌తో కలుగుతుందని అన్నారు. కాగా, కట్టపై ప్రవేశ రుసుం వసూలు చేయడం మూలంగా స్థానికులకు ఇబ్బందులు కలుగుతున్నాయని, సడలింపు ఇవ్వాలని ఎంపీపీ రవీందర్‌రావు సీసీఎఫ్ దృష్టికి తీసుకెళ్లారు. తొలుత అశోక్‌నగర్ గ్రామంలో నిర్మిస్తున్న మరుగుదొడ్లను కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ పరిశీలించారు, నిర్మాణాలను వేగవంతం చేసి 100 శాతం పూర్తిచేసి గ్రామాలు ఓడీఎఫ్ సాధించేలా చూడాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముంజాల సాయిలు, ఆర్డీవో రవి, ఏసీపీ మురళీధర్, సీఐ కిషన్, ఎస్సై గురుస్వామి, ఎఫ్‌ఆర్వో రాజేశ్వర్‌రావు, తహసీల్దార్ రజిని, ఎంపీడీవో శంకరి, ఎంఆర్‌ఐ నవీన్, అటవీశాఖ సిబ్బంది వసీం, గౌస్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

కుమారుడి వివాహానికి సీఎంను ఆహ్వానించిన స్పీకర్



సీఎం కేసీఆర్ దంపతులకు పుష్పగుచ్ఛం అందిస్తున్న స్పీకర్ దంపతులు

భూపాలపల్లి, ఆంధ్రజ్యోతి : తెలంగాణ శాసనసభాపతి సిరికొండ మధుసూదనాచారి బుధవారం ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావును క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈనెల 11వ తేదీన స్పీకర్ మూడవ కుమారుడు సిరికొండ క్రాంతికుమార్-నవ్యలవివాహానికి హాజరు కావాల్సిందిగా కోరుతూ ఆహ్వాన పత్రిక అందించారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని కేఎల్‌సీసీ కన్వెన్షన్ హాల్‌లో జరిగే వివాహానికి హాజరు కావాల్సిందిగా కోరారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావుతో పాటు మహారాష్ట్ర గవర్నర్ సిహెచ్.విద్యాసాగర్‌రావు, ఏపీ శాసనమండలి చైర్మన్ చక్రపాణి, మాజీ ముఖ్యమంత్రి రోశయ్యలకు ఆహ్వాన పత్రికలు అందించారు. స్పీకర్ మధుసూదనాచారితో పాటు సతీమణి ఉమాదేవి, కుమారుడు క్రాంతికుమార్‌లు కుటుంబసమేతంగా వివాహానికి ఆహ్వానించారు.

జయశంకర్ సార్ జన్మస్థలాన్ని మరిచిన నేతలు : టీడీపీ

ఆత్మకూరు: తెలంగాణ సిద్ధాంతకర్త కొత్తపల్లి జయశంకర్ సార్ జన్మస్థలం అక్కంపేటను ఆదర్శంగా అభివృద్ధి చేస్తామన్న నేతలు అడ్రస్ లేకుండాపోయారని టీడీపీ మండల అధ్యక్షుడు ఇర్సడ్ల సదానందం అన్నారు. కాగా, అక్కంపేటను సందర్శించేందుకు జిల్లా టీడీపీ అధ్యక్షుడు, పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి గన్నోజు శ్రీనివాసాచారి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల సదానందం తదితర టీడీపీ నేతలు గురువారం వస్తున్నారని తెలిపారు. సమావేశంలో టీడీపీ నాయకులు శ్రీశైలం, దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే ఇంటింటి సర్వే

ఆర్డీవో మహేందర్ జీ

శాయంపేట: గ్రామాల్లో భూ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించడానికే ఇంటింటి సర్వే చేపట్టినట్లు ఆర్డీవో మహేందర్‌జీ తెలిపారు. శాయంపేట మండలం హుస్సేన్‌పల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వేను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటింటి సర్వేకు పైలట్ గ్రామంగా హుస్సేన్‌పల్లిని ఎంపిక చేశామని, గ్రామంలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది కలిసి రైతులకు సంబంధించిన భూములు, ప్రభుత్వ భూముల వివరాలను సేకరిస్తున్నా మన్నారు. రైతు పట్టాదారుడిగా నమోదు చేసుకోని పక్షంలో వివరాలను తెలుసుకుని నమోదు చేస్తామని, రిజిస్ట్రేషన్ ఉన్నట్లయితే పట్టాపాస్ పుస్తకాలు అందజేస్తామన్నారు. అసైన్డ్ భూములను వేరొకరికి అమ్మితే ఆ వ్యక్తి పేరును చేర్చడం లాంటి కుదరదని, వాటిని తాత్కలికంగా నిలిపివేస్తామని తెలిపారు. అనంతరం దేవుని చెరువును సందర్శించి హరితహారం కింద మొక్కలను నాటేందుకు ఏర్పాట్లు పరిశీలించారు. 4న కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ చేతుల మీదుగా చెరువు కట్ట కు 400 మొక్కలను నాటనున్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ వెంకటభాస్కర్, ఆర్ ఐ నూతన ప్రసాద్, వీఆర్వోలు పాల్గొన్నారు.


హుస్సేన్‌పల్లిలో ఇంటింటి సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో మహేందర్‌జీ

సర్వాపూర్‌లో...

దామెర: రెవెన్యూ రికార్డుల శుద్ధీకరణలో భాగంగా నిర్వహిస్తున్న సమగ్ర సర్వే ద్వారా భూమికి సంబంధించిన సమస్యలు పరిష్కారం అవుతాయని గిర్దావర్ షఫీఅహ్మద్ అన్నారు. ఈ సందర్భంగా బుధవారం మండలంలో ప్రయోగాత్మకంగా సర్వాపూర్ గ్రామంలో చేపట్టిన సమగ్ర భూమి రికార్డుల సర్వే నిర్వహించారు. ఇందులో గ్రామంలోని ప్రతీ ఇంటింటికీ తిరుగుతూ, భూ యజమానులకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. 1బీ, పహణీ, పట్టాపాస్‌బుక్‌లు, భూములకు సంబంధించిన ఇతర డాక్యుమెంట్లను తనిఖీ చేశారు. ఎక్కడా ఎలాంటి తప్పులు జరుగకుండా సర్వే ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో వీఆర్వోలు బాబు, రాజు, వీఆర్ఏ నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

'బంగారు తెలంగాణ సాధనే లక్ష్యంగా పని చేయాలి'

పరకాల : కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దడంలో ఉద్యోగులు తమవంతుగా కృషి చేయాలని టీఎన్‌జీవోఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కారం రవీందర్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో రవీందర్‌రెడ్డికి టీఎన్‌జీవోఎస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులు ప్రభుత్వం చేపట్టే ప్రతీ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని అన్నారు. కార్యక్రమంలో టీఎన్‌జీవోఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కోల రాజేష్‌కుమార్‌గౌడ్, రత్నవీరాచారి, ఉపాధ్యక్షుడు షఫీమహ్మద్, జిల్లా నాయకులు రత్నాకర్‌రెడ్డి, కత్తి రమేష్, సారంగపాణి, మాధవరెడ్డి, సలీం, రాజేష్‌కన్నా, సునీల్, రమేష్, స్వామి, భద్రయ్య, మోహన్, గోపి, అనిల్, చేతన్‌రెడ్డి, రాజు, వంశి, గోవర్దన్‌రెడ్డి, జయమ్మ, రజనీకాంత్, సుధాకర్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు 'చల్లా' చేసిందేమి లేదు : ఏబీవీపీ

పరకాల : ఎమ్మెల్యేగా పదవీ బాధ్యతలను చేపట్టిన పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నేటి వరకు విద్యార్థులకు ఏమి చేయలేదని బీజేవైఎం, ఏబీవీపీ, టీజీవీపీ సంఘాల నాయకులు అన్నారు. బుధవారం స్థానిక ఎస్‌వీ జూనియర్ కళాశాలలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల జిల్లా కేంద్రం కోసం దశల వారిగా ఉద్యమాలు జరుగుతున్నా నిమ్మకు నీరెత్తినట్లుగా ఉన్న ఎమ్మెల్యే ఉద్యమాలు చేసే విద్యార్థి నాయకులపై కేసులు పెట్టి చిత్రహింసలు పెట్టి ఇపుడు సభ్యత్వ నమోదులు అందించడం సరైంది కాదని అన్నారు. కార్యక్రమంలో కక్కు రాజు, యాట నరేష్, ఇంగిలి వీరేష్, మునిపల్లి శివకుమార్, కట్టగాని శ్రీకాంత్, మేకల అశోక్, కౌశెట్టి రాజేష్, లింగాల సత్యం, మార్క అజయ్, దాసరి సాయి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

జాగృతి ఆధ్వర్యంలో హెల్మెట్ అవగాహన ర్యాలీ

శాయంపేట: ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను ధరించి ప్రాణాన్ని రక్షించుకోవాలని తెలంగాణ జాగృతి జిల్లా కోకన్వీనర్ అమ్మ అశోక్ అన్నారు. శాయంపేట మండల కేంద్రంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బుధవారం హెల్మెట్ అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగిన క్రమంలో హెల్మెట్ లేకపోవడంతో ఎంతో మంది ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపారు. రక్షబంధన్‌ను పురస్కరించుకుని చెల్లెలు తమ సోదరులకు రాఖీ కట్టి హెల్మెట్‌ను బహుమతిగా ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. 'చెల్లికి అన్న రక్ష.. అన్నకి హెల్మెట్ రక్ష' అంటూ విద్యార్థులు పురవీధుల గుండా హెల్మెట్ ధరించి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వల్పదాసి చంద్రమౌళి, నవోదయ పాఠశాల కరస్పాండెంట్ మామిడి శరత్, టీఆర్ఎస్ మహిళ విభాగం అధ్యక్షురాలు బాసని సుధారాణి, తడక సతీష్, ఫైండ్ల భానుచందర్, సమీర్, రత్నాకర్, గీతపాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు మొక్కలు నాటాలి : ఎస్సై

శాయంపేట: మండలంలోని కాట్రపల్లి గ్రామంలో బుధవారం హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎస్సై నరేష్‌కుమార్, రాజబాబు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. గ్రామస్థులతో కలిసి 3వేల మొక్కలను నాటారు. కార్యక్రమంలో కో-ఆప్షన్‌మెంబర్ గౌస్ పాల్గొన్నారు.

'గురుకుల ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలి'

శాయంపేట: మండల కేంద్రంలోని జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్‌పై చర్య తీసుకోవాలని టీజేఏసీ డివిజన్ కన్వీనర్ దామెర రవీందర్ అన్నారు. బుధవారం పాఠశాలను సందర్శించి మాట్లాడుతూ 6వ తరగతి విద్యార్థి శివకుమార్ తన గ్రామం దుగ్గొండి మండలం చలపర్తికి పారిపోతున్న క్రమంలో ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని ఆరోపించారు. గతంలోనే ఓ విద్యార్థి బహిర్భూమికి వెళ్లి మృత్యువాత పడినట్లు గుర్తు చేశారు. కాగా, ఈ విషయమై ప్రిన్సిపాల్ సోమయాజులను వివరణ కోసం ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ చేసి ఉంది. కార్యక్రమంలో గడ్డమీది కర్ణాకర్, మహిపాల్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

'సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

దామెర: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలంగాణ జాగృతి దామెర మండల కన్వీనర్ గరిగె కృష్ణమూర్తి అన్నారు. తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షురాలు నళినీనారాయణ నేతృత్వంలో మండల కన్వీనర్ కృష్ణమూర్తి అధ్వర్యంలో గ్రామ కమిటీల నియామకానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మండలంలోని ఒగ్లాపూర్ కన్వీనర్‌గా సుదమల్ల ప్రశాంత్, కో కన్వీనర్‌గా పసునూటి బిక్షపతి, జాగృతి యువత కన్వీనర్‌గా దామెర సందీప్, కో కన్వీనర్‌గా కిన్నెర అభిలాష్‌లను నియామకం చేశారు. కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ కన్వీనర్ పొలెబోయిన సాంబయ్య, దామెర మండల యువత కన్వీనర్ నక్క రాజేందర్ పాల్గొన్నారు.

'గట్టు లింగారెడ్డి ఆశయ సాధనకు కృషి చేయాలి'

గీసుగొండ: సమసమాజ స్థాపన కోసం భూస్వాములకు వ్యతిరేకంగా పోరాడి అమరుడైన గట్టు లింగారెడ్డి ఆశయసాధనకు కమ్యూనిస్టులంతా ఐక్యంగా కృషిచేయాలని సీపీఎం జిల్లా నాయకుడు టి. బ్రహ్మచారి అన్నారు. కొమ్మాల గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు గట్టు లింగారెడ్డి 36వ వర్ధంతి సభను అదే గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దేవులపల్లి బుచ్చయ్య, తాళ్లపెల్లి నర్సయ్య, బోళ్ల కుమారస్వామి, వెంకన్న, కొమురయ్య, రవి, అయిలయ్య, కొమురయ్య, హజారుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల ప్రగతి సమాఖ్య మహాసభ

గీసుగొండ: మహిళ పొదుపు సంఘాల ప్రగతి మండల సమాఖ్య మహాసభను గురువారం నిర్వహిస్తున్నట్లు ఏపీఎం సురేష్ తెలిపారు. ఉదయం 10 గంటల వరకు మండలంలోని గ్రామాల వీవో సంఘాల సభ్యులు కొనాయిమాకుల వద్ద కొత్తగా నిర్మించిన మండల సమాఖ్య భవనంలో హాజరు కావాలని ఆయన కోరారు.

స్వార్థం లేని వ్యక్తులు విద్యార్థులు

ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల : ఏ స్వార్థం లేని వ్యక్తులు విద్యార్థులని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని గణపతి బీఈడీ కళాశాలలో టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ తెలంగాణను బంగారు తెలంగాణ చేసేందుకు సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని కొనియాడారు. గతంలో గురుకుల పాఠశాలలో పచ్చిపులుసు, దొడ్డు బియ్యంతో విద్యార్థులు ఇబ్బందులుపడేవారని అన్నారు. నేడు సన్నరకం బియ్యం, నాణ్యమైన కూరగాయలతో పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తోందని అన్నారు. వివిధ సామాజిక వర్గాల అభివృద్ధే ధ్యేయంగా సీఎం పనిచేస్తున్నారన్నారు. కాగా, టీఆర్ఎస్‌కు అనుబంధంగా కొనసాగుతున్న టీఆర్ఎస్‌వీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పసుల రమేష్ తల్లి కొమురమ్మ, టీఆర్ఎస్ నాయకుడు తిరుపతి తల్లి మల్లమ్మలు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో నగరపంచాయతీ చైర్మన్ మార్త రాజభద్రయ్య, ఎంపీపీ నేతాని సులోచన, జడ్పీటీసీ పాడి కల్పనాదేవి, టీఆర్ఎస్‌వీ రాష్ట్ర కన్వీనర్ మామిడి శరత్ చంద్ర, రఘుపతి, విష్ణువర్ధన్‌రెడ్డి, నాగిరెడ్డి, దుబాసి వెంకటస్వామి, దామెర మొగిళి, వజ్ర రవికుమార్, పావుశెట్టి వెంకన్న, చింతిరెడ్డి సాంబరెడ్డి, పాడి ప్రతాప్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, సాంబారెడ్డి, పూజారి సాంబయ్య, చందుపట్ల నర్సింహారెడ్డి, బొచ్చు బాబూరావు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

అడ్మిషన్ల గడువు పెంపు

శాయంపేట: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల గడువును ఈనెల 10వ తేదీలోపు పెంచినట్లు ప్రిన్సిపాల్ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థుల కోసం పత్తిపాక, శాయంపేట గ్రామాలను కలుపుతూ బస్సు సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్ సౌకర్యం కూడా ఉన్న క్రమంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపులు అందుబాటులో ఉన్నట్లు ఆయన తెలిపారు.

'బహిరంగ ధూమపానం నేరం'

పరకాల : బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేస్తే నేరంగా పరిగణిస్తూ కఠిన చర్యలు తీసుకోబడతాయని పరకాల ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. గత మూడు రోజుల నుండి విచ్చలవిడిగా ధూమపానం చేసిన 13 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఇతరులకు భంగం కలిగిస్తూ సిగరేటు తాగినట్లయితే జరిమానాతో పాటు జైలు శిక్ష ఉంటుందని పేర్కొన్నారు.

గవిచర్లలో ఘనంగా పోచమ్మ బోనాలు



ఆలయం వద్ద పూజలో పాల్గొన్న భక్తులు

సంగెం: శ్రావణమాసంలో అత్యంత భక్తి శ్రద్ధలతో గ్రామాల్లో నిర్వహించుకునే పోచమ్మ బోనాలతో గవిచర్ల గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. బుధవారం గవిచర్ల గ్రామంలో బోనాల పండుగను జరుపుకున్నారు. గ్రామంలో బోనాలను శివసత్తులు వెంటరాగా మహిళలు డప్పు చప్పుళ్ల మధ్య గ్రామంలోని అన్ని వీధులగుండా తరలివెళ్లి పోచమ్మ ఆలయానికి చేరుకుని పోచమ్మతల్లి తమ వెంట తెచ్చిన బోనాన్ని సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయం వద్ద మహిళలు, పిల్లలు ఉల్లాసంగా కనిపించారు. సర్పంచ్ పత్తిపాక రమేష్, ఎంపీటీసీ దొనికెల శ్రీనివాస్, ఉపసర్పంచ్ కూస మల్లయ్యతోపాటు వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది అన్ని ఏర్పాట్లను చేశారు.

శరవేగంగా.. కాళేశ్వరం..

ఆంధ్రజ్యోతి, భూపాలపల్లి

- వచ్చే జూన్‌కల్లా ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు కసరత్తు
- ఖరీఫ్‌కు సాగునీరు అందించడమే లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు పనులు వేగం పుంజుకున్నాయి. కీలకమైన మేడిగడ్డ బ్యారేజీ , కన్నెపల్లి వద్ద పంపుహౌస్‌ల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. నేరుగా భారీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్‌రావు ప్రాజెక్టు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండటంతో ఇంజనీరింగ్ అధికారులు రాత్రింబవళ్లు ప్రాజెక్టు వద్దే తిష్టవేసి పనులు చేయిస్తున్నారు. వచ్చే ఏడాది డిసెంబర్ చివరికల్లా పనులు పూర్తికావాల్సి ఉన్నప్పటికీ ఆరు నెలల ముందుగానే లక్ష్యాన్ని ఛేదించాలని భావిస్తున్నారు. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే మోటార్ల ప్రక్రియను వేగవంతం చేసేందుకు సంబంధిత కంపెనీ ప్రతినిధులతో సైతం ఇప్పటికే ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

గోదావరిని ఒడిసిపట్టేందుకు..

తెలంగాణ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాణహిత, చేవెళ్ల ప్రాజెక్టును రీ డిజైన్ చేసి కాళేశ్వరం ప్రాజెక్టుగా రూపకల్పన చేసిన సంగతి తెలిసిందే. గోదావరిపై బ్యారేజీ నిర్మాణంతో ఇటు గోదావరి, అటు ప్రాణహిత నీటిని ఒడిసిపట్టేలా మేడిగడ్డ వద్ద 1628 మీటర్ల పొడవు.. 100మీటర్ల ఎత్తుతో బ్యారేజీ నిర్మిస్తున్నారు.

11 మోటార్ల ఏర్పాట్లు..

మేడిగడ్డ బ్యారేజీ నిర్మాణం పూర్తయితే గోదావరి బ్యాక్ వాటర్ కాళేశ్వరం వరకు చేరుకోనుంది. దీంతో 16.7 టీఎంసీల గోదావరి జలాలు మేడిగడ్డ నుంచి కాళేశ్వరం మధ్యలో నిల్వ అవుతాయి. ఈ నీటిని ఎత్తిపోసేందుకు కాళేశ్వరం సమీపంలోని కన్నెపల్లి వద్ద సుమారు రూ.2,952 కోట్లతో పంపుహౌస్ నిర్మాణం చేపడుతున్నారు. కన్నెపల్లి వద్ద గోదావరి 92మీటర్ల ఎత్తులో ప్రవహిస్తుంది. గోదావరి శివారు నుంచి 426 మీటర్ల పొడవు అప్రోచ్ కెనాల్‌ను పంపుహౌస్ వరకు నిర్మిస్తున్నారు. ఇక్కడి నుంచి నీరు హెడ్ రెగ్యులేటర్‌కు చేరుకుంటుంది. ఈ హెడ్ రెగ్యూలేటర్ నుంచి నీటిని ఎత్తిపోసేందుకు పంపుహౌస్‌లోని మోటార్ల వరకు చేరేలా ఫోర్‌బే నిర్మాణం చేపట్టారు. సుమారు 351 మీటర్ల పొడవులో ఈ ఫోర్‌బే నిర్మిస్తున్నారు. ఈ ఫోర్‌బేలో రోజుకు 2 టీఎంసీల నీరు నిల్వ ఉంటుంది. ఈ నీటినే మోటార్ల ద్వారా అన్నారం బ్యారేజీకి ఎత్తిపోయనున్నారు. ఇందుకోసం కన్నెపల్లి పంపుహౌస్ వద్ద 11 మోటార్లను విదేశాల నుంచి తెప్పించి, బిగించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు కాళేశ్వరం డీఈ సూర్యప్రకాష్ తెలిపారు.

విదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ ఒప్పందం..

అన్నారం, సుందిళ్ల ప్రాంతాల్లోని పంపుహౌస్‌ల వద్ద అవసరమయ్యే మోటార్లను దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం ఆస్ట్రియా, స్విట్జర్లాండ్, చైనా, అమెరికా, బ్రిటన్, బ్రెజిల్ జర్మనీ దేశాలతో ఒప్పందం కుదుర్చుకుంది. మోటార్లతోపాటు ఎలక్ట్రో మెకానికల్ పరికరాల దిగుమతి విషయంలో పలు విదేశీ ఉత్పత్తి సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య ఇటీవల ఒప్పందం కుదిరింది.

మార్చి నాటికే ట్రయల్‌రన్

వచ్చే ఏడాది మార్చి నాటికే కాళేశ్వరం ప్రాజెక్టు సివిల్, ఎలక్ట్రికల్ పనులను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.కన్నెపల్లి, అన్నారం, సుందిల్ల పంపుహౌస్ పనులు మార్చిలోగా పూర్తి చేసి, అదే నెల చివరికల్లా ట్రయల్‌రన్ చేపడతాం. మార్చిలో ట్రయల్‌రన్ పూర్తైన తరువాత జూన్ నాటికి పనులన్నీ పూర్తి చేసి, ఖరీఫ్‌కల్లా గోదావరి జలాలు సాగుకు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. కన్నెపల్లినుంచి అన్నారం బ్యారేజీకి నీటిని తరలించేందుకు అటవీ మార్గంలో అవసరమైన భూమిని వాడుకునేందుకు కేంద్ర ప్రభుత్వం గత నెలలోనే అనుమతులు ఇచ్చింది.

- వెంకటేశ్వర్లు, చీఫ్ ఇంజనీర్, కాళేశ్వరం ప్రాజెక్టు



> దేశానికి అన్నం పెట్టే రైతే రాజు.. కానీ ఇప్పటివరకు వ్యవసాయ మార్కెట్లలో కమీషన్ ఏజెంట్లే రాజ్యమేలుతున్నారు ! వాళ్లు చెప్పిందే రేటు.. ఎంపిక చేసిందే నాణ్యత అనేలా పరిస్థితి ఉందిప్పుడు..



వ్యవసాయ మార్కెట్లలో.. ఇక రైతే రాజు

కొత్త మార్గదర్శకాలు ఏమంటున్నాయ్..

- రూ.5వేలు చెల్లించి 10 సంవత్సరాల కాలపరిమితి గల లైసెన్సు పొందినవారు దేశంలోని ఏ వ్యవసాయ మార్కెట్‌కైనా వెళ్లి తక్కువ ధరకు అమ్ముడుపోయే పంటను కొనొచ్చు.
- ఒకవేళ కమిషన్ ఏజెంట్ లైసెన్సు పొందాలంటే రూ.10వేలు చెల్లించాల్సి ఉంటుంది.
- ప్రైవేటు వ్యవసాయ మార్కెట్లను ఏర్పాటు చేసుకోవచ్చు. కాకపోతే ఈ మార్కెట్లలో కనీసం రూ.3 కోట్ల వ్యయంతో కనీస మౌలిక వసతులు కల్పించాల్సి ఉంటుంది.
- వ్యాపారులు ఆన్‌లైన్ ద్వారా దేశంలో ఎక్కడినుంచైనా మార్కెట్‌లో ఉన్న సరుకును కొనొచ్చు. ఆన్‌లైన్‌లోనే ఈ- పర్మిట్‌ను తీసుకోవడంతో పాటు, సంబంధిత చెల్లింపులు కూడా జరపొచ్చు.
- రైతుల నుంచి సరుకును కొన్న వెంటనే సంబంధిత మార్కెట్ ఫీజును పంట కొన్న వ్యక్తి చెల్లించాలి. ఆ తర్వాతే సరుకును తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఆ వ్యాపారి నుంచి మరొకరు సరుకు కొంటే మార్కెట్ ఫీజును అమ్మిన వ్యక్తి చెల్లించాలి.

వ్యవసాయ ఉత్పత్తుల క్రయ, విక్రయాల సందర్భంగా జరిగే దోపిడీని అరికట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులేస్తోంది. ఏడాదిన్నర క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన జాతీయ మార్కెటింగ్ విధానం (ఈ- నామ్)లోని కఠినతరమైన మార్గదర్శక సూత్రాలను సరళీకరించింది రాష్ట్ర సర్కారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 1966 నాటి మార్కెటింగ్ చట్టంలోని లోటుపాట్లను అధిగమించేందుకు దోహదపడే పలు నిబంధనలను మార్కెటింగ్ శాఖ నూతన మార్గదర్శక సూత్రాల్లో చేర్చింది. ఒకటి, రెండు రోజుల్లో దీని అమలుకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడనుంది.

హన్మకొండ, ఆంధ్రజ్యోతి

- దళారులు, కమిషన్ ఏజెంట్ల ఆధిపత్యానికి చెక్
- ఏ మార్కెట్‌లోని సరుకునైనా.. దేశంలోని ఏ వ్యాపారైనా కొనే అవకాశం
- పంటలకు దక్కనున్న గిట్టుబాటు ధర
- నూతన మార్గదర్శక సూత్రాలు జారీచేసిన మార్కెటింగ్ శాఖ
- కొత్త నిబంధనల అమలుకు త్వరలో నోటిఫికేషన్?

కమీషన్ ఏజెంట్లు రాజ్యమేలే ధోరణికి స్వస్తిపలికేలా, రైతుకు గిట్టుబాటు ధర దక్కేలా చేసేందుకు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ నూతన మార్గదర్శకాలు ఇటీవల విడుదల చేసింది. స్థానిక సంప్రదాయ మార్కెటింగ్ పద్ధతుల మేళవింపుగా కొత్త నిబంధనల చిట్టా ఉన్నట్లు చెబుతున్నారు. వ్యవసాయ మార్కెట్‌లలో జరుగుతున్న నిలువు దోపిడీకి కళ్లెం పడితేనే కొత్త నిబంధనలు కొంతమేర ఆశాజనక ఫలితాలు ఇస్తాయని భావించొచ్చు.

ప్రస్తుత పరిస్థితిదీ..

ప్రస్తుతం రైతు పంటను అమ్ముకోవాలంటే వ్యవసాయ మార్కెట్ యార్డుకు సరుకును తీసుకురావాలి. అక్కడున్న కమిషన్‌దారుడికే సరుకు విక్రయించాలి. వారు చెప్పిన ధరకే సరుకును అమ్మాలి. అమ్మిన సరుకుకు డబ్బును కమిషన్‌దారుడు ఇచ్చినప్పుడే రైతు తీసుకోవాలి. మార్కెట్‌లలో కమిషన్‌దారుల దందా కొనసాగుతోంది. ఇప్పుడు అమలులో ఉన్న మార్కెటింగ్ విధానంలో అనేక లొసుగులు ఉన్నాయి. కమిషన్‌దారులు తాము కొన్న సరుకు వెంటనే డబ్బు చెల్లించడం లేదు. రైతులు నెలరోజులు ఆగాల్సివస్తోంది. అమ్మిన రోజే డబ్బులు చెల్లించాలంటే రూ. 2 చొప్పున వడ్డీ మినహాయించుకొని రైతులు తీసుకునే పరిస్థితి ప్రస్తుతముంది. మార్కెట్‌లో కమీషన్‌దారులు, ఏజెంట్లు, దళారులు అధికారులతో కుమ్మక్కయి జీరో దందాకు పాల్పడుతున్నారు. మార్కెట్‌లోకి సరుకు పెద్ద మొత్తంలో వస్తే ఇక కమీషన్‌దార్ల పంట పండినట్టే. వ్యాపారులంతా సిండికేట్ అవుతారు. ధరను అమాంతం తగ్గిస్తారు. వారు నిర్ణయించిన ధరకే రైతులు సరుకును అమ్మాల్సిందే. లేకుంటే కొనుగోళ్లు నిలిచిపోయి రైతు మూడు, నాలుగు రోజుల దాకా మార్కెట్‌లోనే పడిగాపులు కాయాల్సి వస్తోందిప్పుడు. కొత్త మార్గదర్శక సూత్రాలతో ఈ అక్రమాలకు అడ్డుకట్టపడనుంది.

గణనీయంగా పెరగనున్న ఆదాయం..

కొత్త మార్గదర్శక సూత్రాలు అమల్లోకి వస్తే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వ్యవసాయ మార్కెట్‌లకు క్రయవిక్రయాల ద్వారా సమకూరే ఆదాయం పెరుగనుంది. వరంగల్ ఉమ్మడి జిల్లాలో 14 రెగ్యులేటెడ్ మార్కెట్లు ఉన్నాయి. వరంగల్ అర్బన్ జిల్లాలో ఒకే మార్కెట్, ఆసియాలోకెల్ల అతిపెద్దదయిన ఎనుమాములలోని వరంగల్ వ్యవసాయ మార్కెట్ ఉన్నాయి. ఈ మార్కెట్‌లో ఏటా రూ.1200 కోట్ల మేరకు వ్యాపారలావాదేవీలు జరుగుతాయి. ఉమ్మడి అన్ని జిల్లాలో మొత్తంగా రూ.2వేల కోట్ల మేరకు పంట సరుకుల క్రయవిక్రయాలు జరుగుతాయి.

స్వేచ్ఛా విపణికి బాటలు..

పెద్ద మొత్తంలో పంట సరుకు కొనాలనుకునే వ్యాపారులు మార్కెట్‌లోనే కాదు ప్రైవేటుగానూ కొనొచ్చనే నిబంధన కొత్త మార్గదర్శక సూత్రాల్లో ఉంది. ఉదాహరణకు ప్రస్తుతం బీపీటీ రకం ధాన్యం ధర క్వింటాకు రూ.1800 ఉందనుకుందాం. 2 నెలల క్రితం కమిషన్ ఏజెంట్ల సిండికేట్ వల్ల ఈ ధర రూ.1400 మాత్రమే పలికింది. త్వరలో కొత్త నిబంధనల ప్రకారం 'ఈ-నామ్' తరహాలో సరుకుల కొనుగోలుకు వ్యాపారులు పోటీపడనున్నారు. దీంతో స్వేచ్ఛావిపణికి అవకాశం లభిస్తుంది. ఈ పరిస్థితి ఉండి ఉంటే బీపీటీ రకం ధాన్యం ధర రూ.1900, అంతకు ఎక్కువ పలికేది. ప్రస్తుతమున్న నిబంధనల ప్రకారం అందుకు అవకాశం లేదు. కమిషన్ ఏజెంట్ల మాటే రైతులకు శిరోధార్యం అయ్యే పరిస్థితులు ఉన్నాయిప్పుడు. త్వరలో అమల్లోకి రానున్న కొత్త మార్కెటింగ్ విధానం ప్రకారం నామమాత్రపు లైసెన్సు ఫీజుతో రైతుకు రూ.1700 లేదా అంతకన్నా ఎక్కువ చెల్లించి ఎవరైనా ధాన్యం కొనచ్చు. కూరగాయల విషయానికి వస్తే నేరుగా కొనుగోలు చేసే అవకాశం వల్ల తక్కువ ధరకు దొరుకుతాయి. ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాస్టళ్లకు అవసరమైన కూరగాయలు, ఇతర సరుకులు మార్కెట్ల నుంచి నేరుగా తక్కువ ధరకు కొనొచ్చు. దీని వల్ల ప్రభుత్వానికి ప్రజాధనం కొంత ఆదా అవుతుంది.



రైల్లో ఊడ్చుకుంటూ భిక్షాటన చేస్తున్న మహిళ

రైల్వే ప్లాట్‌ఫామ్‌పై కూర్చొని మత్తు కలిగించే ద్రావణాన్ని పీల్చుతున్న యువకుడు

చీప్ మత్తు జీవితం చిత్తు

ఆంధ్రజ్యోతి, మహబూబాబాద్

- వైట్‌నర్, తదితర ద్రావణాల మత్తులో జోగుతున్న పలువురు
- రైల్వే స్టేషన్లలో తలదాచుకుంటున్న వందలాది మందికి ఇదే వ్యసనం
- పట్టించుకోని రైల్వే అధికారులు
- అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన దాఖలాలు శూన్యం

రాష్ట్రాన్నే కుదిపేస్తున్న డ్రగ్స్ వాడకం.. సిట్ దర్యాప్తులో సినీ పెద్దల పాత్ర.. ఉత్కంఠకు గురిచేసే అంశాలే.. మరోకోణంలో ఎవరికీ పట్టని రైల్వేలైన్‌లపై మత్తులో తేలిపోతూ.. బాల్యం మొదలుకుని యువతరం చిత్తవుతోంది. వీరిపై నియంత్రణ ఎవరిది? అనే ప్రశ్న సగటు రైలు ప్రయాణికుడిని ఆలోచింపజేస్తోంది. పెద్దల డ్రగ్స్‌పై ఏ స్థాయిలో దృష్టి సారిస్తున్నారో.. అదేస్థాయిలో మత్తు భూతం నుంచి పేదలు, అనాథలను రక్షించాల్సిన ఆవశ్యకతపై సర్కారు ఆలోచించాల్సిన ఆస్కారం ఉంది.

ఎక్కడ పుట్టారో... ఎక్కడ పెరిగారో... ఎక్కడికి ప్రయాణిస్తున్నారో తెలియని తనంలో నలుగురు కలిస్తే ఒక జట్టు... ఏ పూటకాపూటే యాచించగా వచ్చింది తిని మరో పూట కడుపు మాడ్చుకుంటూ దీనాతిదీనంగా జీవనం గడుపుతున్నారు. ఇలా జట్టు కట్టిన బాలలు తెలియనితనంలోనే 'మత్తు'కు బానిసవుతున్నారు. జీవితాలను చిత్తు చేసుకుంటున్నారు. జల్లు కురిస్తే... హరివిల్లు విరిస్తే... అది తమకోసమేనని సంబురపడే బాల్యంలో తోటి పిల్లలు ఆడుతూ పాడుతూ గడిపేస్తుంటే రైల్వే లెన్లపై తిరుగాడే అనాథ బాలలు, యువకులు మాత్రం రాత్రనకా, పగలనకా రైళ్లలో బోగీలు శుభ్రం చేస్తూ తారసపడుతున్నారు. భిక్షాటన చేయగా వచ్చిన కొద్దిపాటి మొత్తంతో మత్తుకలిగించే ద్రావణాలు కొని తాగేస్తూ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

200 మంది.. కేరాఫ్ ప్లాట్‌ఫామ్‌లు

ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, కాజీపేట, మహబూబాబాద్, డోర్నకల్, జనగామ రైల్వే స్టేషన్లలో దాదాపు 200 మందికిపైగా కన్పించే అనాథ బాలలు ఒక్కొక్కరిదీ ఒక్కో గాథ... కదిలిస్తే... కన్నీటి వ్యథలే.. జలజలారాలుతాయి. కానీ వీరందరికీ అయిన అలవాటు మాత్రం ఒక్కటే... నిత్యం పడిన కష్టాన్ని మరువడానికి కొందరు.. పక్కవాడి మీద కసి తీర్చుకోవడానికి ఇంకొందరు.. కొంచెం సేపు తమను 'గమ్మత్తు' లోకంలో తేలియాడేలా చేసే ప్రాణాంతక ద్రావణాలను వాడుతున్నారు. రైల్వే స్టేషన్లకు ఇరువైపులా వెలసిన కిరాణా దుకాణాలు, బుక్ స్టాళ్లలో రూ.30 నుంచి రూ.40 దాకా ధరపలికే వైట్‌నర్ ఎరోజ్ ఎక్స్ ఇంక్ రిమూవర్ బాటిళ్లను కొని, దస్తీపై ఆ ద్రావణాన్ని పోసుకొని వాసన పీల్చుతూ మత్తులోకి జారిపోతున్నారు. దీంతో బాల్యంలోనే అనాథ బాలల రక్తమాంసాలు కృశించిపోతున్నాయి. యువకులకు పట్టుమని మూడు పదుల వయసు నిండకముందే శ్వాసకోశ వ్యాధులొచ్చి ఎక్కడో ఓచోట పిట్టల్లా రాలుతున్నారు.

కళ్లు కైపెక్కి.. నిద్ర మత్తులోకి

ఇటీవల కాలంలో వైటనర్ ఎరోజ్ ఎక్స్ ఇంక్ రిమూవర్ బాటిళ్లు దొరకడం గగనమైంది. దీంతో అదే ధరలో లభిస్తున్న తోలు వస్తువులు, వాహనాల సీట్లు, బ్యాగులు, డేకోలం అతికించేందుకు వివిధ పేర్లతో లభించే మత్తుకలిగించే ద్రావణాలను కొని నలుగురు కలిసి రైల్వే స్టేషన్ గోడ పక్కనో, సమీపంలో మూసిఉన్న దుకాణాల ఎదుటో కూర్చుని లిక్విడ్ వాసన పీల్చుతున్నారు.

పీల్చిన వెంటనే కళ్లు బరువెక్కుతూ మైకంలో తేలియాడుతుంటే అదో అనుభూతిగా ఆస్వాదిస్తూ పక్కోడికి అందిస్తున్నారు. మరికొందరు కైపెక్కిన కళ్లతో నిద్రలోకి జారిపోతున్నారు. తెలియనితనంతో రోజురోజుకు మృత్యువుకు చేరువవుతున్నారు. వీరికి అవగాహన కల్పించాల్సిన బాధ్యత, అప్రమత్తులను చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది కాదా? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

న్యూరో సైకిక్‌గా మారే అవకాశాలు..



టాల్విన్ రసాయనంతో తయారైన ఎరోజ్ ఎక్స్ ఇంక్ రిమూవర్ వైట్‌నర్ డైల్యూట్ సొల్యూషన్ లేదా తోలు, రబ్బర్, డెకోలం వస్తువులను అంటించేందుకు వాడే ద్రావణాలు, ప్లైవుడ్ రెడ్‌గమ్ వంటి వాటిని పీల్చేవారు న్యూరో సైకిక్‌గా మారుతారు. దీనికి అలవాటుపడిన వారు తమ దగ్గర ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లుగా భావించి వికృత చేష్టలు చేస్తుంటారు. అనతికాలంలోనే ఊపిరితిత్తులు చెడిపోయి మృత్యువాత పడతారు. అవగాహన కల్పించి మత్తు కలిగించే పదార్థాల వాడకం నుంచి రక్షించొచ్చు.

- డాక్టర్ బానోతు నెహ్రూనాయక్, సీనియర్ ఫిజీషియన్

---

1 వ్యాక్సిన్ 2 వ్యాధులు దూరం

హన్మకొండ, ఆంధ్రజ్యోతి

- బాలలు తట్టు, రుబెల్లా బారినపడకుండా రక్షణ
- 17 నుంచి వ్యాక్సినేషన్ ప్రారంభం

తట్టు(మీజిల్స్), రుబెల్లా(శరీరంపై మచ్చలు ఏర్పడే ఓ రకం వ్యాధి)ల బారి నుంచి చిన్నారులను కాపాడే రక్షణ వలయం ఏర్పడబోతోంది. ఈ రెండు ప్రాణాంతక వ్యాధుల నుంచి ఆరోగ్యాన్ని పరిరక్షించుకునేందుకు ఒకే వ్యాక్సిన్‌ను ఈనెల 17 నుంచి రాష్ట్రవ్యాప్తంగా అందించనున్నారు. 9 నెలల నుంచి 15 ఏళ్ల వయసుగల బాలలకు ఈ వ్యాక్సిన్ వేయనున్నారు. పిల్లలకు ఇదివరకే మీజిల్స్, రుబెల్లా(ఎంఎంఆర్/ఎంఆర్) టీకాలు విడిగా వేయించినా మళ్లీ ఇప్పుడు ఈ టీకాను వేయించాల్సిందే. ఆ తర్వాత సాధారణ టీకాలతో పాటు దీన్ని కూడా చిన్నారులందరికీ ఆస్పత్రుల్లో వేయడాన్ని తప్పనిసరి చేయనున్నారు. అన్ని పాఠశాలలు, కమ్యూనిటీ హాళ్ళ, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో టీకాలు వేస్తారు.

శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఆరోగ్య కార్యకర్తలు ఈ టీకాలు వేస్తారు. మరిన్ని వివరాల కోసం సమీపంలోని ఎఎన్ఎం, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలను సంప్రదించొచ్చు.

మరణానికి దారితీసే 'మీజిల్స్'..

మీజిల్స్‌ను వాడుక భాషలో తట్టు అంటారు. ఇది ప్రాణాంతక వ్యాధి. దీని కారణంగా చిన్నారులు న్యూమోనియా, విరేచనాలు, మెదడువాపు వ్యాధులకు గురవుతారు. ఒక్కోసారి మరణానికి దారి తీయొచ్చు. దగ్గడం, తుమ్మడం ద్వారా ఇది ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుంది.

మొహంపై మచ్చలా మొదలయ్యే రుబెల్లా..

రుబెల్లా వ్యాధి శరీరంపై మచ్చలు ఏర్పడే ఓ రకం వ్యాధి. రుబెల్లా వైరస్ బారినపడిన చిన్నారుల్లో తొలి దశలో మొహంపై మచ్చలు వస్తాయి. క్రమేణా అవి శరీరమంతటా వ్యాపిస్తాయి. గర్భస్థ శిశువుకు రుబెల్లా వచ్చినప్పుడు.. అది తల్లికి కూడా సంక్రమించే అవకాశాలు ఉంటాయని వైద్యులు అంటున్నారు. ఇది తల్లీ, బిడ్డ ఇద్దరికీ ప్రాణాపాయమే అని చెబుతున్నారు.



తట్టు



రుబెల్లా

'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. 'మ్యాన్ బుకర్ ప్రైజ్-2017' ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రూయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రీ ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన 'మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో'ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?
ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్



5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలీ గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా 'ఆన్ గో' అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరపున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే 'మహానాయక్ సమ్మాన్-2017' అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. 'ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021'కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని అంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో 'రామన్ మెగసెసె' అవార్డు పొందింది?
ఎ) గిత్తె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనీటా(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యార్క్స్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?
ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ



24. తీర ప్రాంత ప్రజలు, వర్తాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాణి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామా పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్తాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న 'సిమోర్గ్' అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీనా డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియన్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయయ డి) ఇయాంగ్

36. 'ఫోర్బ్స్' ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?
ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారెన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)



37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం 'గ్రీన్ రైల్వే'గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) పోర్ట్‌లెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. 'హంబంటోటా' పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్స్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

సింగరేణి కాలరీస్

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్- **బదిలీ వర్కర్ కేటగిరీ 1 (అండర్ గ్రౌండ్)** పోస్టుల భర్తీకోసం షెడ్యూల్డ్ తెగలకు చెందిన పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులను తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకించారు.
మొత్తం ఖాళీలు: 665
అర్హత: పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: పదోతరగతి స్థాయిలో నిర్వహించే రాత పరీక్ష ద్వారా
మాధ్యమం: తెలుగు
వేతనం: రోజుకి రూ.604.33
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 7 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
చిరునామా: జి. ఎం(పర్సనల్), ద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రిక్రూట్‌మెంట్ సెల్, కొత్తగూడెం కాలరీస్ - 507101, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా, తెలంగాణ.
వెబ్‌సైట్: www.scclmines.com

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్ నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ హైడ్రోగ్రఫీ
టెక్నికల్ బ్రాంచ్ విభాగాలు: జనరల్ సర్వీస్/ నేవల్ ఆర్కిటెక్చర్
వయసు: అభ్యర్థులు 1993 జూలై 2 నుంచి 1999 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.
అర్హత: 60 శాతం మార్కులతో బిఇ/ బిటెక్/ ఇంటిగ్రేటెడ్ కోర్సులు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. చివరి ఏడాది చదువుతున్నవారు కూడా అర్హులే
ఎంపిక: అకడమిక్ మెరిట్, సర్వీస్ సెలక్షన్ బోర్డ్(ఎస్ఎస్‌బి) ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ కేంద్రాలు: బెంగళూరు/ భోపాల్/ కోయంబత్తూరు, విశాఖపట్నం
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 5 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
వెబ్‌సైట్: www.joinindiannavy.gov.in

జిటిబి హెచ్

న్యూఢిల్లీలోని గురు తేజ్ బహదూర్ హాస్పిటల్ (జిటిబిహెచ్)- **జూనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 176(జనరల్ వర్గానికి 90, ఎస్సీలకు 26, ఎస్టీలకు 13, ఒబిసిలకు 47 పోస్టులను కేటాయించారు)
అర్హత: ఎంబిబిఎస్ డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు ఢిల్లీ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి. దరఖాస్తు తేదీకి రెండేళ్ల ముందు ఇంటర్న్‌షిప్ పూర్తిచేసిన అభ్యర్థులు ఈ పోస్టులకు అనర్హులు.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్ల మించరాదు
ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
ఎంపికైన అభ్యర్థుల లిస్టు విడుదల: ఆగస్టు 19న
దరఖాస్తు ఫీజు: రూ.500
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 8
చిరునామా: Medical Director, GTB Hospital, Delhi
వెబ్‌సైట్: http://www.delhi.gov.in

What is the ratio between the speed..





B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's Special

QUANTITATIVE APTITUDE

Direction (1-5) Study the following line graph carefully and answer the given question. The first line graph shows the total distance travelled by 5 different trains on Monday, while the second graph shows the corresponding time taken to cover that distance.





1. If the average speed of Train L on Monday and Tuesday is 75 km/hr, while the time of travelling is same on both the days, then find the total distance travelled by Train L on Tuesday.
(1) 290 km (2) 240 km (3) 280 km (4) 250 km
(5) None of these

2. What is the ratio between the speed of Train M and Train O on Monday ?
(1) 4 : 5 (2) 3 : 4 (3) 2 : 3 (4) 3 : 5
(5) None of these

3. The speed of the slowest Train is **approximately** what percent of the speed of fastest Train on Monday?
(1) 48% (2) 54% (3) 60% (4) 64%
(5) None of these

4. If the speed of Train M is decreased by 25% on Tuesday and of Train L increases by 20% on Tuesday, then speed of Train M on Tuesday is **approximetely** what percentage of speed of Train L on Tuesday ?
(1) 62% (2) 64% (3) 68% (4) 66%
(5) None of these

5. If the distance travelled by Train O is increased by $11\frac{1}{9}$% km on Tuesday, while the time of travelling of Train O on Tuesday is 4 hrs, then find the speed of Train O on Tuesday.
(1) 72 km/hr (2) 90 km/hr
(3) 112.5 km/hr (4) 100 km/hr
(5) None of these

6. Sohan bought a Mobile and a Laptop for ₹ 78,000. He sold the Mobile at a gain of 25% and the Laptop at a loss of 15% and thereby gaining 5% on the whole transaction, then find the cost price of Mobile.
(1) ₹ 39,000 (2) ₹ 34,000 (3) ₹ 30,000
(4) ₹ 38,000 (5) None of these

7. A and B started a business with the investments in the ratio of 5 : 3 respectively. After 6 months from the start of the business, C joined them and the respective ratio between the investments of B and C is 2 : 3. If the annual profit earned by them is ₹ 12,300, what is the difference between B's share and C's share in the profit ?
(1) ₹ 900 (2) ₹ 800 (3) ₹ 600 (4) ₹ 400 (5) ₹ 700

8. A group of 30 men, working 4 hours a day can do a piece of work in 10 days. Find the number of days in which another group of 45 men working 8 hrs a day can do twice the work. Assume that 2 men of the first group do as much work in 2 hours as 4 men of the second group do in 1 hr.
(1) $6\frac{1}{3}$ days (2) $6\frac{2}{3}$ days (3) $5\frac{5}{6}$ days
(4) $3\frac{1}{6}$ days (5) None of these

9. Javed borrowed some money at the rate of 7% per annum for the first three years, 9% per annum for the next six years and 10% per annum for the period beyond nine years. If the total interest paid by him at the end of fifteen years is ₹ 4050, how much money did he borrow?(if simple interest be reckoned)
(1) ₹ 2800 (2) ₹ 3600 (3) ₹ 3000 (4) ₹ 3500
(5) None of these

10. The average marks of 100 students were found to be 40. Later on it was discovered that a score of 53 was misread as 83. Find the correct average corresponding to the correct score.
(1) 38.7 (2) 39 (3) 39.7 (4) 41
(5) None of these

Direction (11-15) : In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if
(1) $a > b$ (2) $a \geq b$
(3) $a < b$ (4) $a \leq b$
(5) $a = b$ or the relationship can't be established

11. I. $a(a+7)=30$ II. $b=\left(\frac{400}{36}\right)^{\frac{1}{2}}$

12. I. $6a^2-32a+42=0$
II. $6b^2+25b+21=0$

13. I. $5a^{15}\left(a^{-12}\right)=640$ II. $\frac{1}{24}b^{13}=\frac{1}{192}b^{15}$

14. I. $20a^2-108a+144=0$
II. $25b^2-90b+72=0$

15. I. $9a^2+81a+162=0$
II. $7b^2-7b-84=0$

Hints & Solutions

(1-5) :

1. (3) speed of Train L on Monday
$=\frac{245}{3.5}=70$ km /hr
∴ speed of Train L on Tuesday
$= 2 \times 75 - 70 = 80$ km/hr
∴ Required distance travelled by Train L on tuesday
$= 80 \times 3.5 = 280$ km

2. (1) Required ratio
$=\frac{180}{2.5}:\frac{405}{4.5}=72:90=4:5$

3. (2) Speed of Train L $=\frac{245}{3.5}$
$= 70$ km/hr
Speed of Train M $=\frac{180}{2.5}$
$= 72$ km/hr
Speed of Train N $=\frac{285}{5}$
$= 57$ km/hr
Speed of Train O $=\frac{405}{4.5}$
$= 90$ km/hr
Speed of Train P $=\frac{315}{3}$
$= 105$ km/hr
Required % $=\left(\frac{57}{105}\times 100\right)$%
$= 54.28\% \approx 54\%$

4. (2) Speed of Train M on Monday
$= 72$ km/hr
Speed of Train M on Tuesday
$= 72 \times \frac{75}{100} = 54$ km/hr
Speed of Train L on Monday
$= 70$ km/hr
Speed of Train L on Tuesday
$= 70 \times \frac{120}{100} = 84$ km/hr
Required% $=\left(\frac{54}{89}\times 100\right)$%
$= 64.28\% \approx 64\%$

5. (3) Distance travelled by Train O on Tuesday
$= 405 \times \frac{1000}{9\times 100} = 450$ km
Required Speed
$=\frac{450}{4}= 112.5$ km/hr

6. (1) By Alligation method

Mobile + 25% | Laptop – 15%
+5%
[5–(–15)] = 20% | [25 –5)] = 20%

Required ratio = 1 : 1
C.P of mobile $=\frac{78000}{2}\times 1$
$=$ ₹ 39,000

7. (1) A : B = 5 : 3 = 10 : 6
B : C = 2 : 3 = 6 : 9
A : B : C = 10 : 6 : 9
Ratio of profit
$= 10 \times 12 : 6 \times 12 : 9 \times 6$
$= 20 : 12 : 9$
Required difference $=\frac{12300}{41}\times 3$
$=$ ₹ 900

8. (2) Let in first group a man can do x unit in 1 hr and in second group a man can do y unit in 1 hr.
ATQ,
$z \times x \times 2 = 4 \times y \times 1$
$\Rightarrow x = y$
$2 \times 30 \times 4 \times 10 = 45 \times 8 \times d$
(Here d = days)
$d=\frac{2\times 30\times 4\times 10}{45\times 8}$
$= 6\frac{2}{3}$ day

9. (3) Let the borrowed sum be ₹ x.
ATQ, $\frac{x\times 7\times 3}{100}+\frac{5\times 9\times 6}{100}+\frac{5\times 10\times 6}{100}$
$= 4050$
$\Rightarrow 0.21x+0.54x+0.60x=4050$
$\Rightarrow x=\frac{4050}{1.35}=$ ₹ 3,000

10. (3) Average marks of 100 students = 40
Total marks = 40 × 100 = 4000
